




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 1 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 70 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.24 తగ్గింపు



# విస్తరిస్తున్న నైరుతి..



### జూన్ రెండోవారంలో విస్తారంగా వర్షాలు

### రానున్న నాలుగు రోజులు పలు జిల్లాల్లో వానలు

**హైదరాబాద్, మే 31 (అక్షరం న్యూస్)**

నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పాటు వాయుగుండం ప్రభావం కూడా కనిపిస్తున్న నేపథ్యంలో వాతావరణశాఖ కీలక ప్రకటన చేసింది. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయని తెలిపింది. రుతుపవనాల రాకతో జూన్ రెండోవారం నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయని అంచనావేసింది.

రుతుపవనాలు విస్తరిస్తుండటంతో తెలంగాణలో మరో వారం రోజుల పాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని చెప్పింది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీల నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశాలున్నాయని చెప్పింది.

జూన్ ఒకటిన నిర్మల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.

జూన్ 2న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్క ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది.

ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, జూన్ 3–4 తేదీల్లోనూ తెలంగాణ తెలంగాణ జిల్లాలతో హైదరాబాద్‌తో పాటు మరికొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది.


## పహల్గామ్ ఘటన మన

# సంస్కృతిపై దాడి.

### మాటలతో కాదు.. తుటాలతోనే సమాధానం ఇస్తాంః ప్రధాని మోదీ

**గుజరాత్ (అక్షరం న్యూస్)**

ఆపరేషన్ సిందూర్ తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. గుజరాత్, బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ తర్వాత ఇప్పుడు ప్రధాని మోదీ మధ్యప్రదేశ్ పర్యటనలో ఉన్నారు. ఇక్కడ ఆయన దేవి అహల్యాబాయి మహిళా సాధికారత సమావేశంలో ప్రసంగించారు. దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత మధ్యప్రదేశ్ ప్రభుత్వం మొదటి సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ అనేక అభివృద్ధి పథకాలకు పునాది వేశారు. ప్రధాని రాక సందర్భంగా ఆపరేషన్ సిందూర్ కు సంబంధించిన పోస్టర్లు భోపాల్ అంతటా వెలిశాయి. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ప్రధాని మోదీకి హోల్కర్ రాజవంశ తలపాగాను ధరించి వేదికపైకి స్వాగతించారు.



# దేశంలో 3395కు పెరిగిన కోవిడ్ కేసులు



న్యూఢిల్లీ, మే 31: దేశంలో యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతూ 3వేల మార్కును దాటేసింది. కేరళ రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర, ఢిల్లీ ఉన్నట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం విడుదల చేసిన గణాంకాల ద్వారా వెల్లడైంది. గత 24 గంటల్లో ఢిల్లీ, కేరళ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్‌లో ఒక్కొక్కరి చొప్పున మరణించారు. మే 22 నాటికి దేశంలో 257 యాక్టివ్ కేసులు ఉండేవి. ఈ సంఖ్య క్రమంగా పెరుగుతూ మే 26 నాటికి 1,010కి, శనివారం నాటికి 3,395కి చేరుకుంది. గత 24 గంటల్లోనే 685 కొత్త కేసులు నమోదయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇక కేసుల విషయానికి వస్తే.. కేరళలో అత్యధికంగా 1,336 యాక్టివ్ కేసులున్నాయి.

## మిస్ వరల్డ్‌గా థాయిలాండ్ అందాల భామ !

**హైదరాబాద్, మే 31 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఘనంగా నిర్వహించిన 72వ మిస్ వరల్డ్ ఫైనల్స్‌లో ఆసియా ఖండానికి చెందిన థాయిలాండ్‌కు చెందిన అందాల భామ ఓపల్ సుచాత విశ్వ సుందరి కిరీటాన్ని సాధించింది.గ్లోబల్‌గా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ పోటీలో 108 దేశాలకు చెందిన అందగత్తెలు పాల్గొనగా, ఓపల్ తన అందం, మేధ, ప్రతిభతో అన్ని దశల్లోను మెప్పించి మిస్ వరల్డ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ గెలుపుతో ఓపల్ తన దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది.




# భారత్ పాక్ యుద్ధాన్ని ఆపినందుకు గర్విస్తున్నా

### బుల్లెట్లతో కాదు బిజినెసతో ఆపా.. అయినా ఎవరూ చెప్పుకోవడం లేదు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మే 31: భారత్–పాక్‌ల మధ్య తలెత్తిన ఘర్షణ అణ్వాయుధ యుద్ధంగా మారకుండా 'డీల్' కుదిర్చినందుకు గర్వపడుతున్నానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. బుల్లెట్లను కాకుండా వాణిజ్యాన్ని ఉపయోగించడం ద్వారా యుద్ధాన్ని ఆపినట్టు చెప్పారు. శుక్రవారం రెండు సందర్భాల్లో ఆయన ఈ విషయాన్ని ప్రముఖంగా చెప్పడం గమనార్హం. జాయింట్ బేస్ ఆండ్రూసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "భారత్–పాక్‌ల మధ్య కుదిర్చిన డీల్‌కు గర్వపడుతున్నా. దీనిపై ఎవరూ మాట్లాడుకోవడం లేదు గానీ, పాకిస్థాన్– భారత్‌ల మధ్య చాలా అసహ్యకరమైన యుద్ధం నడుస్తోంది. ప్రస్తుతం అంతా బాగుందిగానీ, రెండూ అణ్వాయుధ దేశాలు. పరిస్థితి దారుణంగా ఉండేది" అని వ్యాఖ్యానించారు. భారత్‌తో త్వరలో వాణిజ్య ఒప్పందం కుదురుతుందని ట్రంప్ వెల్లడించారు. "ఇండియాతో త్వరలో డీల్ కుదుర్చుకుంటాం. వచ్చే వారం పాక్ ప్రతినిధులు వాషింగ్టన్ రానున్నారు. రెండు దేశాలు యుద్ధాన్ని కొనసాగించి ఉంటే డీల్ కుదర్చాలన్న ఆసక్తి నాకు ఏమాత్రం ఉండేది కాదు" అని చెప్పారు. అంతకుముందు శ్వేత సౌధంలోని ఓవల్ ఆఫీసులో కూడా ట్రంప్ ఇదే విషయం చెప్పారు.



# పహల్గామ్ ఘటన మన సంస్కృతిపై దాడి.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన భోపాల్ బహిరంగ సభలో ఎంపీ తొలి మెట్రో రైలు, సత్నా, దాటియా విమానాశ్రయాలను వర్చువల్‌గా ప్రారంభించారు. వేదికపైకి చేరుకునే ముందు, ప్రధాని మోదీ దేవి అహల్యాబాయిపై ప్రదర్శనను వీక్షించారు. మహిళా నేత కార్మికులతో ప్రధాని మోదీ మాట్లాడారు.

ప్రధాని మోదీ ఓపెన్ జీపులో వేదికపైకి చేరుకున్నారు. ఈ సమయంలో సీఎం మోహన్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు విడి శర్మ ఆయన వెంట ఉన్నారు. ప్రత్యేకత ఏమిటంటే భోపాల్‌లో జరిగిన ఈ బహిరంగ సభలో ప్రతిచోటా త్రివర్ణ జెండాలు రెపరెపలాడాయి. దాటియా కంటే ముందు, విమానాన్ని మహిళా పైలట్ నడిపించారు, ఇది ఈ కార్యక్రమంలో మహిళా శక్తి అద్భుతమైన ప్రాతినిధ్యానికి చిహ్నంగా నిలిచింది.

ఉగ్రవాదంపై పోరాటం కొనసాగుతోంది: మోదీ

ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ, పహల్గామ్‌లోని ఉగ్రవాదులు భారతీయుల రక్తాన్ని చిందించడమే కాకుండా, మన సంస్కృతిపై కూడా దాడి చేశారని, మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారని అన్నారు. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఉగ్రవాదులు భారతదేశ మహిళా శక్తిని సవాలు చేశారు. ఇది వారికి ప్రాణాంతకంగా మారింది. మన సైన్యం వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రువుల భూభాగంలోకి ప్రవేశించి వారి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆపరేషన్ సింధూర్ భారతదేశ చరిత్రలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద విజయవంతమైన ఆపరేషన్. బుల్లెట్‌కు షెల్‌తో సమాధానం ఇవ్వడం జరిగింది. ఉగ్రవాదంపై పోరాటం ఇంకా ఆగలేదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

సింధూరం మన సంప్రదాయానికి చిహ్నం: మోదీ

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన దేశం అని ప్రధాని మోదీ అన్నారు. మన సంప్రదాయంలో సింధూరం స్త్రీ శక్తికి చిహ్నం. రాముడి పట్ల భక్తిలో మునిగిపోయిన హనుమంతుడు కూడా సింధూరం ధరించి ఉన్నాడు. మనం శక్తి పూజలో సిరి ధాన్యాన్ని సమర్పిస్తాము. ఈ సిరి ధాన్యం ఇప్పుడు భారతదేశ ధైర్యసాహసాలకు చిహ్నంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. భారత మాతృ శక్తి, భారత మాతకు వందనం చేసిన ప్రధాని, ఈ రోజు మమ్మల్ని ఆశీర్వదించడానికి ఇంత పెద్ద సంఖ్యలో తల్లులు, సోదరీమణులు, బిడ్డలు ఇక్కడికి వచ్చారన్నారు. నేడు లోకమాతా దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి. ఇది 140 కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తిదాయకమైన సందర్భం. జాతి నిర్మాణం కోసం జరుగుతున్న అద్వితీయ ప్రయత్నాలకు తోడ్పడటం దీని ఉద్దేశ్యం అని ప్రధాని తెలిపారు. పరిపాలన అంటే నిజమైన అర్థం ప్రజలకు సేవ చేయడం, వారి జీవితాలను మెరుగుపరచడం అని దేవి అహల్యాబాయి చెప్పేవారు. నేటి కార్యక్రమం ఆమె ఆలోచనలను ముందుకు తీసుకెళుతుందన్నారు. ఇండోర్ మెట్రో ప్రారంభించామని, దాటియా, సత్నా కూడా ఇప్పుడు విమాన సేవలతో అనుసంధానించడం జరిగిందన్నారు.

రెండున్నర నుండి మూడు వందల సంవత్సరాల క్రితం దేశం బానిసత్వ సంకెళ్లలో ఉన్నప్పుడు, భవిష్యత్ తరాలు మాట్లాడుకునేంత గొప్ప పని చేయడం చెప్పడం తేలికే కానీ చేయడం అంత సులభం కాదని ప్రధాని మోదీ అన్నారు. లోకమాత అహల్యాబాయి దేవుని సేవ మరియు ప్రజలకు సేవ చేయడం వేర్వేరుగా ఎప్పుడూ భావించలేదు. ఆమె ఎప్పుడూ తనతో ఒక శివలింగాన్ని తీసుకెళ్లేదని చెబుతారు. ఆ సవాలుతో కూడిన కాలంలో ఒక రాష్ట్రాన్ని నడిపించడం అనేది ముళ్ల కిరీటం ధరించడం లాంటిది. కానీ లోకమాత తన రాష్ట్రానికి కొత్త దిశానిర్దేశం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆమె అత్యంత పేదలకు అండగా నిలిచేందుకు కృషి చేశారని మోదీ కొనియాడారు.

వారసత్వ సంరక్షకురాలు దేవి అహల్యాబాయి

భారతదేశ వారసత్వానికి గొప్ప సంరక్షకురాలిగా ఉన్నారని ప్రధానమంత్రి అన్నారు. దేశ సంస్కృతి, మన దేవాలయాలు, మన తీర్థయాత్ర స్థలాలు దాడికి గురవుతున్నప్పుడు, లోకమాత వాటిని రక్షించడానికి చొరవ తీసుకున్నారు. ఆమె దేశవ్యాప్తంగా ఉన్న అనేక దేవాలయాలను, తీర్థయాత్రలను పునర్నిర్మించారు. వాటిలో కాశీ విశ్వనాథుడు ఆలయం కూడా ఉందన్నారు.

ప్రస్తుతం దేశంలో 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక సంఘాలతో అనుబంధం కలిగి ఉన్నారని, వివిధ ఆర్థిక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. ఈ సోదరీమణులు కొత్త ఆదాయ వనరులను సృష్టించుకునేలా ప్రభుత్వం వారికి లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తోంది. దేవి అహల్యాబాయి ఒకసారి చాలా స్ఫూర్తిదాయకమైన విషయం చెప్పారు, దానిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు ప్రధాని. ఆమె మాటలను ఈ విధంగా చెప్పాలంటే %–% మనకు ఏది దొరికితే అది ప్రజలు ఇస్తారు. మనం దానిని తిరిగి చెల్లించాలి. ఈ రోజు మన ప్రభుత్వం లోకమాత అహల్యాబాయి విలువలకు అనుగుణంగా పనిచేస్తోందని ప్రధానమంత్రి తెలిపారు.

లోకమాత అహల్యాబాయి ఇంత అభివృద్ధి పనులు చేసిన కాశీ నాకు సేవ చేసే అవకాశాన్ని కల్పించడం నా అదృష్టం అని ప్రధానమంత్రి అన్నారు. కాశీ విశ్వనాథ్ మహాదేవ్ ని సందర్శించడానికి వెళితే, అక్కడ మీకు అహల్యాబాయి దేవి విగ్రహం కూడా కనిపిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు.

## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.24 తగ్గింపు

న్యూఢిల్లీ, మే 31: వాణిజ్య అవసరాలకు కోసం ఉపయోగించే గ్యాస్ సిలిండర్ ధరను రూ.24 మేర తగ్గిస్తూ శనివారం ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. 19 కిలోల బరువు ఉండే ఈ సిలిండర్ ప్రస్తుతం రూ.1,730.50 పలకనుంది. ఈ నిర్ణయం ఆదివారం నుంచి అమల్లోకి రానుంది. ఏప్రిల్ ఒకటో తేదీన కూడా ఈ సిలిండర్ ధరను రూ.41 మేర తగ్గించడం గమనార్హం. గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ధరల్లో మార్పులు చేయలేదు.

## జూన్ నెలాఖరుదాకా ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ!

**అధికారుల ప్రాథమిక నిర్ణయం.. ఇదే చివరి అవకాశం!**



హైదరాబాద్, మే 31 : లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్) ఫీజుపై ఇస్తున్న 25శాతం రాయితీ పథకాన్ని జూన్ చివరి వరకు కొనసాగించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. పురపాలక శాఖ ఉన్నతాధికారులు సెలవుల్లో ఉన్నందున ఇందుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలిసింది.మార్చి నుంచి మూడు నెలల పాటు రాయితీ ఇచ్చారు. అయితే మే నెల ఆదాయంలో ఆశించిన పురోగతి కనిపించలేదని క్షేత్ర స్థాయి అధికారులు చెబుతున్నారు. దీంతో జూన్ నెలాఖరు వరకు రాయితీ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు.

### పాల్వంచలో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**పాల్వంచ మే 31 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని లో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రిబట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం . సబ్ ప్లాన్ కింద గిరిజనులకు 17,169 కోట్లు కేటాయించాం, గతంలో ఖర్చు చేయని 1,296 కోట్ల నిధులు క్యారీ ఫార్వర్డ్ చేశాం అని తెలిపారు.

ఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యం.. అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టాం. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని అన్నారు.ఏ ఇంటికి ఏ పథకాలు అందుతున్నాయి, ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో పూర్తి వివరాలను త్వరలో ఇంటింటికి పంపిణీ చేస్తాం అని తెలిపారు. నాయకులుగా సంక్షేమ పథకాల పై ప్రచారం చేయండి, అర్హులతో దరఖాస్తులు చేయించండి అని నాయకులకు సూచన చేశారు.

గిరిజనుల అవసరాలు ఏంటో తెలుసుకొని ఆ వర్గాల నాయకులను ఒకచోట చేర్చి ఏఐసిసి ద్వారా అమలు చేసేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం అని తెలిపారు.ధరణి పేరుతో అసైన్డ్ భూములను హస్త గతం చేసుకుంటుంటే ఆందోళనలు చేశాం ధరణిని బంగాళాఖాతంలో వేస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చాం భూభారతి చట్టాన్ని తెచ్చాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా వెయ్యి కోట్ల నిధులు కేటాయించామని దేశ చరిత్రలోనే ఇది ఓ రికార్డు అని తెలియజేశారు.అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఇందిరా సౌర గిరిజన వికాసం తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలను 12,500 కోట్లు ఖర్చు చేసి సాగులోకి తీసుకువస్తాం అని తెలియజేశారు. గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కాపాడేందుకే నల్లమల్ల డిక్లరేషన్ తీసుకువచ్చాము అని అన్నారు.

టిఆర్ఎస్ పాలనలో సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆదివాసీ నాయకులకు శిక్షణ శిబిరంలో ఆయన ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గిరిజనులకు సబ్ ప్లాన్ కింద 17,169 కోట్లు ఖర్చు చేస్తున్నాం, గతంలో మిగిలిన 1,296 కోట్ల నిధులను క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని తెలిపారు. సబ్ ప్లాన్ ద్వారా పథకాలకు నిధులు కేటాయిస్తున్న విషయాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలని శిక్షణకు హాజరైన నాయకులను కోరారు.

ఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యం.. అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టాం. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అన్నారు. నివసించేందుకు ఇందిరమ్మ ఇల్లు, అనారోగ్యం పాలైతే పది లక్షల వైద్య పరిమితి కలిగిన ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు రాని వారికి రాజీవ్ యువ వికాసం వంటి స్వయం ఉపాధి పథకాలు, విదేశాల్లో చదువుకునే వారికి ఓవర్సీస్ స్కాలర్షిప్, గిరిజనులు భూములు సాగు చేసుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం, పంటలకు గిట్టుబాటు ధర, పామాయిల్ వంటి పంటలకు బై బ్యాక్, సన్నధాన్యానికి బోనస్.. వృద్ధులకు పెన్షన్ ఇలా ఏ ఒక్కరిని వదలకుండా సంక్షేమానికి కట్టుబడి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడానికి ఆత్మగౌరవ నినాదం, 85% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రతిఫలాలు దక్కాలని ఆలోచనతో సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారు, టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిధులు రాలేదు ఆత్మగౌరవం అంతకన్నా దక్కలేదు అని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఆత్మగౌరవం, సమ సమాజం సాధ్యమని మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ను గెలిపించుకున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. జల్, జంగల్, జమీన్ , ధన్యవాదాలు భూమి వంటి ఉద్యమ ఆకాంక్షలను చట్టాలుగా చేర్చి భూ సంస్కరణలు, కౌలుదారు చట్టం ద్వారా తెలంగాణలో ఆత్మగౌరవంతో బతికేలా గత కాంగ్రెస్ ప్రభుత్వాలు చేశాయి అన్నారు.ధరణి పేరుతో రాష్ట్రంలోని భూములను హస్తగతం చేసుకోవడం అన్యాయమని ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఎన్నికల ముందు చెప్పాం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం అని తెలిపారు.

టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు కావాలని అడిగిన ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం రాగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నాం, సంక్షేమ విద్యార్థుల డైట్ చార్జీలు 40% కాస్మోటిక్ ఛార్జీలు 25% పెంచాం, మరమ్మతులు చేపట్టాల్సిన పాఠశాలల భవనాలకు సంబంధించి నివేదిక అడిగాం అది రాగానే సీఎం దృష్టికి తీసుకువెళ్లి విధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను చూస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజనుల కోసం వెయ్యి కోట్లు కేటాయించాం దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు 2006లో అటవీ హక్కు చట్టం కింద గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములకు కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. అడవి హక్కుల చట్టం కింద వచ్చిన భూములను సాగు చేసుకునేందుకు గిరిజనులు వెళితే మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టిన చరిత్ర గత పాలకులది అని డిప్యూటీ సీఎం తెలిపారు.



ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో గిరిజనుల ఆధీనంలో ఉన్న 6.70 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ పథకం ద్వారా గిరిజనులకు ఉచితంగా పంపుసెట్లు, సోలార్ విద్యుత్తు, సాగు చేసుకునేందుకు అవకాడో పామాయిల్ లాంటి మొక్కలను ఉచితంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన పట్టాలతో పాటు ఆత్మగౌరవంతో బతకడానికి గిరిజనులకు నిధులు కేటాయించాము నల్లమల డిక్లరేషన్తో పనులు మొదలు పెట్టామని తెలిపారు.తాను డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ను అసెంబ్లీలో ఆమోదింప చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు.

రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం ఇందుకుగాను ప్రభుత్వం 13,500 కోట్లు వెచ్చిస్తుందని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకంతో తిరిగిన కుటుంబాలు నూటికి నూరు శాతం లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను నాయకులు ఇంటింటికి తీసుకువెళ్లాలి, అర్హులైన వారితో దరఖాస్తులు చేయించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రతి ఇంట్లో ఏ ఏ పథకాలు అందుతున్నాయి, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, యువ వికాసం వంటి పథకాలకు సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని రూపొందిస్తున్నాం, ఈ వివరాలను ఇంటింటికి చేరుస్తాం, పార్టీ నాయకులు ఈ సమాచారాన్ని ఉపయోగించుకొని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం కోరారు.



## విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలి

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ప్రత్యేక సెక్రటరీ శరత్**



**భద్రాచలం మే 31 (అక్షరం న్యూస్)**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ ప్రత్యేక సెక్రటరీ శరత్ సంబంధిత ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, డిటిడిఒ లకు ఆదేశించారు. శనివారం హైదరాబాదు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి గురుకులాల ప్రిన్సిపాల్ సెక్రటరీ సీతాలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏ ల వారీగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో కల్పించవలసిన మౌలిక వసతుల గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులకు విద్యార్థినీ విద్యార్థులు ఇండ్లకు వెళ్లినందున ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులం పాఠశాలలలోని తరగతి గదులలో ఫ్యాన్, ట్యూబ్ లైట్లు, మంచాలు, కిటికీలకు మెస్సులు అలాగే పాఠశాలల్లో డార్మెటరీ, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణ మరియు టాయిలెట్లు, కాంపౌండ్ వాల్, పెయింటింగ్ బాత్రూంలకు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత డీఈలు ఏఈలు ఐటీడీఏ పీవో పర్మిషన్ తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేసి మంగళవారం వరకు తనకు పంపించాలని, పాఠశాలలు ప్రారంభించే నాటికి అనగా జూన్ 12 కంటే వారం రోజులు ముందే పాఠశాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని,ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు, గురుకులాలు సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని, పిల్లలకు ఇంటిని
మరిపించేలా ఏర్పాట్లు చేయాలని,

విద్యార్థినిలు కింద పడుకోకుండా అందరికీ మంచాలు సమకూర్చాలని ,అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని,విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లు గాని, మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరితగతిన చేయించాలని, పాఠశాల ఆవరణ చుట్టు సైడ్ కాలువలు ఏమైనా ఉంటే రిపేర్లు చేయించాలని, మురికి నీరు ఆగకుండా బయటికి పోయే ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతిరోజు శుభ్రం చేయించాలని, పాఠశాలకు సంబంధించిన మైనర్ రిపేర్లు మాత్రం పనులు ప్రారంభించాలని పనులు ప్రారంభించే ముందు పనులు అయిన తర్వాత తప్పనిసరిగా ఫోటోలు తీయించాలని, పనులను సంబంధిత హెచ్ఎం, వార్డెన్ స్థానికంగా ఉండే నాసిరకం పనులు కాకుండా నాణ్యతగా ఉండేలా పనులు చేయించుకోవాలని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు తప్పనిసరిగా జరుగుతున్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ తమరి సూచనలు ప్రకారము ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గృహాలలో, గురుకులాల్లో మైనర్ మరియు మేజర్ రిపేర్లకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రత్యేక అధికారుల ద్వారా తెప్పించుకొని మంగళవారం నాటికి ప్రతిపాదనలు తయారు చేసి పంపిస్తామని గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి ఈ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం..

**సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇక్కట్లు ..**
**పార్కింగ్ స్థలం, స్థానాల గదులు, భోజన వసతి పక్కపక్కనే ఉండటంతో ఈగలు, బొద్దింకలు స్వైర విహారం..**
**పట్టించుకోని దేవాలయ అధికారులు..**











**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. నిత్యం ఈ దేవాలయానికి ప్రతి శనివారం వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కానీ భక్తులకు సరైన వస్తువులు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. దేవాలయ ముఖద్వారంలో స్థానాల గదులు పక్కనే ఉండటంతో పాటు వాహన పూజల సౌకర్యం కూడా పక్కనే ఉండటం ఇబ్బందిగా మారింది. వీటితోపాటు వాహనాలు పార్కింగ్ స్థలం కూడా పక్కనే ఉండటంతో ప్రజలు భక్తులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. స్థానాల గదులు పక్కనే భక్తులు భోజనాలు, ఫలహారాలు ఆరగించేందుకు ఏర్పాటుచేసిన మండపాల్లో ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. రానున్నది వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు సంభవించే అవకాశం మెండుగా ఉంది. అదేవిధంగా మరలా రాష్ట్రంలో కరోనా కేసులు మొదలు కావడంతో ఈ దోమలు స్వైర విహారం చేయడం వల్ల కరోనా ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ఆలయం చుట్టూ రహదారుల వెంట చెత్తాచెదారంతోపాటు మురికి నీరు దర్శనమిస్తున్నాయి. మహిళా భక్తులు అక్కడ స్థానాలు, దుస్తులు మార్చుకునేందుకు అరకొర గదులు ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు వేలాది సంఖ్యలో వస్తున్నప్పటికీ సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం అధికారులు, దేవాలయ అధికారులు పట్టించుకోవటం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. స్నాన ఘట్టాలను దేవాలయం ముందు కాకుండా వేరే ప్రదేశంలోకి మార్చాలని వాహనాల పూజలు కూడా గుడి ముందే అవ్వడంతో ప్రజలు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పార్కింగ్ స్థలం సరిగా లేకపోవడంతో వాహన చోధకులు తమ ఇష్టానుసారంగా వాహనాలను పెడుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు వాటిని పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దేవాలయానికి లక్షలాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ ప్రజల సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.

# ఘనంగా డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు..

## పేదలకు విశిష్ట సేవలు అందించాలి.. ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31 /వైరా (అక్షరంన్యూస్)

పేదలకు నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలనిఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు వైరా లయన్స్ క్లబ్
19 సంవత్సరాలుగా ఎంతో మంది నిరుపేదల కోసం కృషి చేస్తూ జిల్లాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్ననలు పొందుతూ సేవలు అందిస్తుందని అన్నారు . స్థానిక దత్త సాయి కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసి మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యంగా పెట్టుకుందని తద్వారా ఎంతో మంది దారిద్య దిగున ఉన్న ప్రజలు లయన్స్ సేవలు పొందుతున్నారని అన్నారు అదేవిధంగా లయన్స్ క్లబ్ నిరుపేదల అభివృద్ధి ధ్యేయంగా జిల్లాలో క్లబ్బులు పనిచేస్తున్నాయని అన్నారు 11 నెలల కాలంలో వైరా లయన్స్ క్లబ్ 130 పైగా సేవా కార్యక్రమాలు చేసి జిల్లాలో ముందంజలో ఉందన్నారు ప్రతి ఒక్కరు తన సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు సేవ చేసేందుకు ఉపయోగించాలి అన్నారు నిరుపేదలకు వృద్ధులకు లయన్స్ క్లబ్ విశిష్ట సేవలు అందిస్తుందని కంటి ఆసుపత్రి ద్వారా అనేకమందికి నిరుపేదలకు రాయితీతో కూడిన ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు అంతేకాకుండా సమాజం అట్టడుగు వర్గాల వారిని గుర్తించి అడక్కుండానే సాయం చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు వైరా లోని రెండు క్లబ్బులు కూడా సేవలు అందించడంలో సభ్యులు ముందున్నారని అన్నారు నిస్వార్థంగా స్వచ్ఛందంగా చేసే సంస్థ ఏదైనా ఉందంటే ఒక్క లయన్స్ క్లబ్బులు మాత్రమేనని తెలిపారు అనంతరం ఖమ్మం గురుదక్షిణ ఫౌండేషన్ కు చెందిన దావ శ్రావణి చెరుకుపల్లి కల్పన ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లను వైరాకు చెందిన నాయి బ్రాహ్మణుడు శ్రీకాకుళం శ్రీనివాస్ కు రూ 5000 ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా వారికి అందించారు అనంతరం డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి సభ్యులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు జోన్ చైర్మన్ ఎలెక్ట్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు మాదినేని సునీత వై బుచ్చి రామారావు నూకల ప్రసాదరావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ సభ్యులు ఏపూరి రాజారావు చెరుకూరి శ్రీనివాస్ రావు కట్ల సురేష్ మిట్టపల్లి సత్యంబాబు రాయపూడి వెంకటేష్ కొల్లా రాంబాబు పిచ్చిరెడ్డి సంగిశెట్టి వెంకటేశ్వర్లు గద్దె నీరజ తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఫ్రన్ కింగ్ మిషన్ సేవల ప్రారంభం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రిజర్వాయర్ కి
వేళ్లే సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో మందాడపు రామారావు కన్సల్టెంట్ ఆఫీసులో శనివారం ఫ్రన్ కింగ్ మిషన్ ను సీనియర్ డాక్యుమెంట్ రైటర్ మందాడపు రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మందాడపు రామారావు మాట్లాడుతు స్పెషల్ స్టాంపులకు బదులుగా ప్రింటింగ్ చేసే మిషన్ ఫ్రన్ కీంగ్ క్ మిషన్ అన్నారు. ప్రజలకు ఎప్పుడు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రేచర్ల వెంకటేష్ కొండపల్లి ఉషారాణి సైదులు సన్నీ తదితరులు పాల్గొన్నారు



## మేడూరు ఆంజనేయస్వామి ని దర్శించుకున్న...టీజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)**
గంపలగూడెం: మేడూరు గ్రామం నందు ఉన్న ఆంజనేయస్వామి ని టిజీ ఐడిసీ ఛైర్మన్ మువ్వా విజయబాబు దర్శించుకుని, స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద చుక్కల మందు పంపిణీ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31( అక్షరంన్యూస్)**
ప్రతి(27)రోజులకొక సారి వచ్చే పుష్యమీ నక్షత్రం రోజున 1-16సం" వయసు గల పిల్లలకు ఖమ్మం నగరం లోని రామభద్ర ఆయుర్వేద మూలికా యోగ పీఠం వారిచే,ఆయుర్వేద పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచార్య ఆధ్వర్యంలో ఆయుర్వేద ఇమ్యూనిటి "స్వర్ణ బిందుప్రాశన" ఆయుర్వేద చుక్కల మందు ఉచితంగా పంపిణీ చేశారు.
"బాలానాం స్వర్ణ ప్రాశన గుణాః"అని ఆర్యోక్తి..
పిల్లల తల్లిదండ్రులలో స్వర్ణబిందుప్రాశన పట్ల అవగాహన కల్పిస్తున్నారు.
మందబుద్ధి పిల్లలకు వారి తల్లిదండ్రులు ఈ ఉచిత వితరణ ను పిల్లలకు తరచుగా వచ్చే జలుబు,దగ్గు,జ్వరము,వాంతులు,విరేచనాలు వంటి వ్యాధులు ఈ స్వర్ణబిందుప్రాశన వేశాక చాలావరకు నివారించబడి,పిల్లలు మానసికంగానూ శారీరకంగానూ ఎదుగుదలలు వృద్ధిచెందుతున్నట్లు పిల్లల తల్లిదండ్రులు తమ సంతఒషాన్నీ, వ్యక్తం చేయడం విశేషం. చిన్నపిల్లలకు దృఢమైన ఆరోగ్యాన్ని అందించేందుకు ఈ చుక్కల మందు ఎంతో దోహద పడటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆయుర్వేద పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచార్య ఆధ్వర్యంలో చేస్తున్న పలు కార్యక్రమాలకు ఇప్పటికే ఇంటర్నేషనల్ స్థాయిలో ఆయనకు అవార్డులు రావడం అభినందనీయం. ఖమ్మం నగరంలోని వీడివోస్ కాలేజీకి చెందిన వీరభద్ర చారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తుంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన..మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన గొడుగు రమేష్- చంద్రకళ ల కుమారుడు సాయికుమార్, సుచిత ( భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తర్వాత గ్రామానికి చెందిన నెల్లిపాక రాజు- పార్వతి, బేబీ ల కుమార్తె )ల వివాహం స్థానిక కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ - అన్నపూర్ణ దంపతులు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా సుఖమయ దాంపత్యంతో కలిసిమెలిసి ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు రాజీవ్ యువ వికాసం పథకం గురించి మాట్లాడగా దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం ను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి ఉపాధి కల్పించడం చాలా గొప్ప చారిత్రాత్మక నిర్ణయమని మల్లి బాబు యాదవ్ హర్షం ప్రకటించారు. మొదటి విడత లో 50 వేల రూపాయలు లక్ష రూపాయలు లోపు వరకు అవుతాయని, అంతకుమించి దరఖాస్తు చేసిన వారికి విడతల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో లేనప్పటికీరేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బానోత్ నరసింహ నాయక్,మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు , రాయల నాగ శంకర్, పందుల రామ్మూర్తి, గంట శ్రీను, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ రెండవ విడత అడ్మిషన్లు ప్రారంభం..

### - ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి, మే 31( అక్షరం న్యూస్)**
బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి అని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇప్పటికే మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా.. రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని... ఈనెల 8వ తేదీ వరకు కొనసాగుతుందని.. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం సీఏ, బీఎస్సీ లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్ కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం "బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్", బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ గారిని సంప్రదించాలని తెలిపారు

# జర్నలిస్టుకి దక్కిన అరుదైన గౌరవం..






## బండి కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ కి అరుదైన గౌరవం దక్కింది. శనివారం దక్షిణ భారతదేశంలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీ లోని జెమ్ పార్క్ హోటల్ లో ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జర్నలిస్టు ఖమ్మం జిల్లాకు చెందిన బండి కుమార్ కి గౌరవ డాక్టరేట్ అందజేశారు. డాక్టర్ పి.మోహన్ నాయర్, డాక్టర్ కిమ్, డాక్టర్ ఎ.గోపి కన్నన్, డాక్టర్ ఎస్.బాల మురగన్, డాక్టర్ ఎం. కదిర్వేల్, డాక్టర్ ఆర్. సురేష్ బాబు చే ఈ డాక్టరేటును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేటును ప్రదానం చేసినందుకు ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన అధ్యాపకుల రెండవ వార్షిక ఇంక్రిమెంటు విషయంలో కుట్రలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ స్పాట్ క్యాంపుల్ వద్ద నిరసన..







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ,నూతన అధ్యాపకుల రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేసే విషయంలో కొంతమంది దురుద్దేశం గా చేపడుతున్న కుట్రలకు వ్యతిరేకంగా,ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో అన్ని ఇంటర్ మూల్యాంకన కేంద్రాల వద్ద నూతన అధ్యాపకులు నల్ల చొక్కాలు, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు డాక్టర్ వసుకుల శ్రీనివాస్ ,డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు .

ఖమ్మం ,నల్లగొండ ,హనుమకొండ, కరీంనగర్ ,మహబూబ్నగర్ ,మంచిర్యాల, ఆదిలాబాద్ ,హైదరాబాద్ తదితర ఇంటర్ మూల్యాంక కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో నూతన అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ,నల్ల చొక్కాలు ధరించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ఖమ్మం ఇంటర్ మూల్యాంకన కేంద్రం వద్ద నూతన అధ్యాపకుల నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ, నూతన అధ్యాపకులకు సహజంగా చేయాల్సిన రెండో వార్షిక ఇంక్రిమెంట్ ఆపు చేయటానికి కొంతమంది కుట్రపన్నారని ఇది కరెక్ట్ కాదు అని తెలుపుతూ, ఇప్పటికైనా నూతన అధ్యాపకులకు రెండో వార్షిక ఇంక్రిమెంట్ చేయాలని కోరారు.

01/06/2025 తేదీన కూడా నల్ల బ్యాడ్జీలు ,నల్ల చొక్కాలతో నిరసన. లంచ్ అవర్ లో క్యాంపు అధికారి కి వినతిపత్రం అందజేశారు.

ఇంటర్ మూల్యాంక కేంద్రాల వద్ద రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా రేపు01/06/2025, తేదీలో కూడా ఇంటర్ మూల్యాంక కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలతో నిరసన తెలియజేస్తామని మధ్యాహ్నం సమయంలో క్యాంప్ అధికారి కి వార్షిక ఇంక్రిమెంట్ చేయాలని వినతి పత్రం ఇస్తున్నట్లు ,తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వసుకుల శ్రీనివాస్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు



# రాలిపోతున్న ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలి..

## తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య తెలంగాణ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదంకు ఘన నివాళి..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 31/ తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదం శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య శనివారం తల్లాడ మండలం పరిధిలోని పినపాక గ్రామానికి వెళ్లి ఆశీర్వాదం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది తమ ప్రాణాలను పణంగా పెట్టారని, మోదుగు ఆశీర్వాదం లాంటి అనేకమంది ఉద్యమకారులు తమ కుటుంబాలను వదిలేసి మరి రాష్ట్రం కోసం ఉద్యమించారని అన్నారు. అలాంటి ఆశీర్వాదం అనారోగ్యం కారణంగా చనిపోవడం చాలా బాధాకరం అని, ఉద్యమకారులకు అనారోగ్య సమస్య వస్తె పట్టించుకునే నాధుడు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అయినా స్పందించి రాష్ట్ర సాధనకు పోరాడి అన్ని కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ఆశీర్వాదం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో వడిత్యా రాజేష్ నాయక్, మోదుగు సూర్య కిరణ్, ఫకృద్దీన్, అంబాల రామారావు, సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)

భక్త రామదాసు సర్వీస్ సొసైటీ లయన్ కంటి ఆసుపత్రి వైరా వారి సహకారంతో గోకినపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం స్థానిక జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ వైద్య శిబిరానికి సుమారు 200 మంది కంటి సమస్యతో బాధపడేవారు హాజరైన వీరిలో 30 మందికి కంటిశాస్త్ర చికిత్సలు చేయాలని నిర్ణయించటం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ చైర్మన్ ఏటుకూరి వెంకట రామారావు కార్యదర్శి గల్లా వెంకటరమణ గుప్తా కోశాధికారి దండా రవీంద్రబాబు ఉపాధ్యక్షులు తెల్లగొర్ల లింగస్వామి క్యాంపు చైర్మన్ గల్లా జగన్మోహన్రావు కో చైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు కనపర్తి కోటేశ్వరరావు లయన్ కంటి డాక్టర్లు రవిచంద్ర శ్యామ్ బాబు, మాజీ అధ్యక్షులు మచ్చ రఘుపతి పొన్నగని శ్రీనివాస వల్లంచెట్లా భాస్కరరావు కనపర్తి కోటేశ్వరరావు ఎలమద్ది లెనిన్ సభ్యులు దేవర శెట్టి లక్ష్మణరావు చెట్ల భాస్కర్ రెడ్డి చావా గణపతి రావు ఎర్రసైదయ్యి బండారుపల్లి నాగేశ్వరరావు షేక్ కాశీం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతమైన కంటి వైద్య శిబిరం..

### ప్రపంచ పొగాకు నివారణ పై వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన..






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31 /తల్లాడ (అక్షరంన్యూస్)

ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను వాడడంతో వాడటం వల్ల వాడిన వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా అనారోగ్య లక్షణాలు రావచ్చు ముఖ్యంగా పొగ తాగటం వల్ల తాగిన వారి శ్వాసకోశ సంబంధ అవయవాలు పాడైపోతాయి అదే విధంగా వారు వదిలిన పొగ వల్ల పక్కనున్న వారి యొక్క శ్వాసకోశ అవయవాలు కూడా పాడైతాయి అదేవిధంగా పొగాకు ఉత్పత్తులు నమలడం వల్ల నోటి క్యాన్సర్ శ్వాసకోశ క్యాన్సర్ జీర్ణకోశ సంబంధ క్యాన్సర్ వ్యాధులు, పక్షవాతము, అంధత్వము, నిమ్ము ఆయాసము, రక్తనాళాలు గట్టిపడటం, మూత్రసంచి వ్యాధులు, మూత్రపిండాలు దెబ్బ తినటం మొదలైన వ్యాధులు కూడా సంభవించవచ్చు

అందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం వల్ల వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని వ్యక్తులు కూడా ఆరోగ్యంగా ఉంటారు కావున ప్రతి ఒక్కరూ ధూమపానానికి పొగాకు గుట్కా మొదలైన పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎస్పై ఎన్ వెంకటకృష్ణ, హెల్త్ సూపర్వైజర్స్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ ,ఝాన్సీ లక్ష్మి, కళావతి ,రాజేశ్వరి ,ఏఎన్ఎం లు, సురేష్ ,సంజయ్ ,కృష్ణ ,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా గుంతలు.. పట్టించుకోని అధికారులు..

### కనీస మరమ్మతులు లేవు. -ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా.



హుస్నాబాద్/సిద్దిపేట మే 31(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ పట్టణంలోని అక్కన్నపేట చౌరస్తాలో గల ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు వాహనదారుల ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎక్కడ చూసినా లోతైన గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. వర్షాలకు ఆ గుంతల్లో వర్షపు నీరు చేరి నిలవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లకు కనీస మరమ్మతులు కుడా నిర్వహించడం లేదు. ప్రాణాలు పోతేగానీ సంబంధిత అధికారులు గాని,ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోరాని అని స్థానిక ప్రజల వినికిడి.వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం లో పాల్గొన్న..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31/ తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల వసతిగృహంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని గిరిజన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను తిలకించి గిరిజన సంస్కృతినీ గురించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజకీయ చైతన్యం వారి యొక్క హక్కులపై అవగాహన కల్పించారు. రాజ్యాధికారంలో గిరిజనులకు సమానహక్కులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, గిరిజనలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, భూక్య అంజయ్య, యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి -కమిషనర్



**పెద్దపల్లి టౌన్ మే 31 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని పట్టణ పరిశుభ్రతలో సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని వారికి ప్రజలు సహకరించి పరిశుభ్రతలో భాగస్వామ్యులు కావాలని అన్నారు పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్ శనివారం రోజున పెద్దపల్లి పట్టణంలోని 27వ వార్డ్ శుభాష్ నగర్ లో వార్డ్ ప్రజలకు తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు తడి పొడి చెత్తను వేరుచేసి మీవార్డు కు విజిల్ వేసుకుంటూ వచ్చే మా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అన్నారు అలాగే పొడి చెత్త శుక్రవారం మరియు మంగళవారం మాత్రమే తీసుకోవడం జరుగుతుందని తడి చెత్త అనగా కిచెన్ నుండే వెలువడే పదార్థాలను ప్రతిరోజు తీసుకోవడం జరుగుతుందని ప్లాస్టిక్ మరియు సీసాలు నిలువచేసి మున్సిపల్ సిబ్బందికి అందచేయలన్నారు పట్టణ ప్రజలు చెత్తను ప్లాస్టిక్ కవర్లు రోడ్లపైన గాని మురికికాలువలో గాని వేసినట్లయితే జరిమాన విధించడం జరుగుతుంది అన్నారు ఈకార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు అనూష అశ్విత నవ్య ప్రణీత అనూష శ్రీనివాస్ ప్రదీప్ అనిల్ సుధీర్ కుమార్ అరవింద్ సంజీవ్ యశ్వంత్ హరీష్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి మరియు జవాన్ జయరాజ్ మెప్మా ఆర్పీ వునుకొండ లక్ష్మీ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# పశువుల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లిలిఅక్రమ రవాణా పాల్పడే వారి పై కఠిన చర్యలు**



**పెద్దపల్లి, ప్రతినిధి మే-31 అక్షరం న్యూస్**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా నిరోధానికి జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 7 న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడె దూడలను అక్రమంగా తరలించకుండా జిల్లాలో 3 చెక్ పోస్ట్ లను బసంత్ నగర్ దుబ్బపల్లి, గుంపుల వద్ద ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహిస్తున్నారని , ఈ చెక్ పోస్టుల 24 గంటల పాటు పనిచేస్తాయని అవసరమైతే మరో చెక్ పోస్ట్ కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.పశువుల తరలించే వాహనం వాహన డ్రైవర్ వివరాలు ఉన్న వారి అమ్మిన వారి వివరాలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకెళ్తున్నారని వివరాలను అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. మరియు పశువుల మార్కెట్ (సంత)లో కూడా పశువులను కొనడం కానీ అమ్మడం కానీ చేయడం వెంటనే నిలిపివేయాలని, బక్రీద్ పండుగకు అక్రమంగా ఆవులు ఎద్దులు లేక దూడలను రవాణా అడ్డుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేషనల్ రోవింగ్ చాంపియన్ షిప్ పోటిల్లో చిప్ప దాత్రి కి గోల్డ్ మెడల్





**జ్యోతి నగర్, ఎన్టిపిసి మే31 : పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ హైదరాబాద్**

హుస్సేన్ సాగర్ వేదికగా ఈ నెల 27 నుండి 31 వరకు జరుగుతున్న 26వ, సబ్ జూనియర్ నేషనల్ రోవింగ్ చాంపియన్ షిప్ పోటిల్లో మాతంగి కాలనికి చెందిన చిప్ప దాత్రి అండర్ 13 విభాగం లో పోటీ పడి విజయం సాధించి గోల్డ్ మెడల్ దక్కించుకుంది. ఈ పోటీ ల్లో 23 రాస్ట్రాలనుండి 350 మంది పాల్గొన్నారు. అందులో తెలంగాణ నుండి 24 మంది పాల్గొన్నారు. హైదరాబాద్ డి ఏ వి పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న ధాత్రి కి పలువురు అభినందనలు తెలిపారు.

# పొగాకు వినియోగం మానవాళికి ప్రమాదం

**- ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పొగాకు వినియోగం మానవాళికి ప్రమాదకర మని ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని కోర్టు ఆవరణలో నిర్వహించిన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ఉద్దేశించి కోర్ట్ సిబ్బంది కి నిర్వహించిన న్యాయ విజ్ఞాన సమావేశం లో ఆయన ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడారు.ప్రపంచ వ్యాప్తం గా సాలీనా లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు.ప్రతిఒక్కరు పొగాకు దుష్పరిణామాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 2 వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వఅదనపు జిల్లా న్యాయ స్థాన పరిపాలన అధికారి శ్రీనివాసరాజు,సూపరింటెండెంట్ లు శ్రీధర్,విజయ సారధి,రూత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడికి గురవుతున్న సింగరేణి సులబ్ కార్మికులు

## - సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలి






**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణిలో పనిచేసే సులబ్ కార్మికులకు ఈఎస్ఐ ఈపీఎఫ్ బోన సౌకర్యం కల్పించాలని శనివారం సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో గోదావరిఖని ఆర్ జీ 1. సీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లిసింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ సింగరేణిలో సుమారు 200 మంది సులబ్ కార్మికులు ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారు. వీరికి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలి అన్నారు. ఈ సులబ్ కాంప్లెక్స్ లను సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తుందని ఒక్కొక్క సులబ్ కాంప్లెక్స్ కు నెలకు సుమారుగా 25 వేల రూపాయలు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీకి సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని ప్రతి కాంప్లెక్స్ కు ఒక కాంట్రాక్టు కార్మికుడు 30 రోజులపాటు పనిచేస్తున్నారని ఈ కార్మికులకు ఎలాంటి భద్రత లేదని ఈ కార్మికుల ఎడల సింగరేణి యాజమాన్యం చూస్తుందని ఈ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు.ప్రస్తుతం సింగరేణి లో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికులకు అమలు చేస్తున్నట్టు హెచ్ డి ఎఫ్ సీ బ్యాంకు ద్వారా సులబ్ కాంప్లెక్స్ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కూడా ఎక్స్ గ్రేసీయా సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న ఏరియర్స్ ని తక్షణమే చెల్లించాలని, ఈ ఎస్ ఐ, పి ఎఫ్ అమలు చేయాలని ఇతర కాంట్రాక్టు కార్మికులకు చెల్లించినట్లుగా 8.23% బోనస్ అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని, చాలా సులబ్ కాంప్లెక్స్ లు అసౌకర్యంగా ఉన్నాయని వెంటనే వాటిని రిపేర్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , ఈ నరేష్,బి అశోక్, ఐ రాజేశం, చింతల శేఖర్, ఎడ్ల రవికుమార్, సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బానయ్య ,నవీన్, సంపత్, సునీల్, లక్ష్మి ,మల్లేశ్వరి, రాయమల్లు, దుర్గ, దామోదర్, చంటి, సమ్మయ్య, దీనమ్మ, లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుంచి వందరోజుల కార్యాచరణ ప్రణాళికను సక్సెస్ చేయండి.. అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జూన్ 2 నుండి ప్రారంభం కానున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు వంద రోజుల పాటు చేపట్టనున్న వివిధ కార్యకలాపాలపై శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వరదలు , అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో నిర్దేశించిన పారిశుధ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి తప్పనిసరిగా చెత్త సేకరించడం , ప్రజా మరుగు దొడ్లు పరిశుభ్రంగా ఉంచడం , ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రై డే చేపట్టడం , చెత్త నిలువ వుండే ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయి%శీ%చడం , నాలాల్లో పూడిక తీత , మొక్కలు నాటడం , శిధిలావస్థలో ఉన్న కట్టడాల తొలగింపు , పైపుల ద్వారా సురక్షిత మంచి నీరు సరఫరా జరిగేలా చూడడం తదితర అంశాలకు ఈ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికాలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నగర పాలక సంస్థ కు ఆదాయ%శీ% పెంపొందించే చర్యలు చేపట్టడంలో భాగంగా అండర్ అసెస్మెంట్ , అన్ అసెస్మెంట్ లను, వాణిజ్య ఆస్తులను గుర్తించి పన్ను సవరింపు , లైసెన్స్ జారీ చర్యలు చేపట్టాలని అన్నారు. అర్హులను గుర్తించి కొత్త మహిళా స్వశక్తి సంఘాలను ఏర్పాటు చేయడం , బ్యాంకు లింకేజీ మంజూరు చేయడం , వీధి వ్యాపారులకు రుణాలు , వెండి%శీ%గ్ జోన్ లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల్లో స్వచ్ఛత పట్ల అవగాహన పెంపొందించేందుకు కళాజాతాల ప్రదర్శన , ర్యాలీ లు తదితర అనేక ఐ ఇ సి కార్యకలాపాలు చేపట్టాలని అన్నారు . డివిజన్ లలో జరిగే ప్రతి కార్యక్రమంలో వార్డు అధికారులు భాగస్వాములు కావాలని అన్నారు. వంద రోజుల తరువాత నగరంలో మంచి మార్పు కనబడేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ , డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , డి ఇ లు హన్మంత రావు నాయక్ , షాభాజ్ , జమీల్ , ఆర్ ఓ ఆంజనేయులు , టి పి ఓ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ మెప్మా డి ఎం సి మౌనిక , సి ఓ లు , నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు , సిబ్బంది , వార్డు అధికారులు , సానిటరీ ఇన్స్పెక్టర్లు , జవాన్లు పాల్గొన్నారు.



# వ్యవసాయంతో పాటు పౌల్ట్రీ చేపల పెంపకం కూరగాయల సాగు చేయాలి- శ్రీనివాస్





**ఓదెల/ పెద్దపల్లి మే 31 (అక్షరం న్యూస్)**

వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మరియు రామగిరి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ముందస్తు సాగు విధానంపై రైతులకు అవగాహన సదస్సులు ఇందుర్తి పోత్కపెల్లి నాంసానిపల్లి గ్రామ పంచాయతీ లలో నిర్వహించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ శాఖలైన పౌల్ట్రీ మరియు చేపల పెంపకం మరియు కూరగాయల సాగు చేపట్టాలని వాటి ద్వారా రైతుకు మంచి లాభసాటిగా ఉంటుందని అదేవిధంగా మహిళా సంఘాలకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా డ్రోన్ తో ఫైర్లపై మందు పిచికారి ఎలా చేయాలని రైతులకు అవగాహన కల్పించారు డ్రోన్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పొలాలకు మందులు పిచికారి చేసుకోవచ్చని సమయము కూడా వృధా కాకుండా ఉంటుందని అదేవిధంగా లేబర్ సమస్య కూడా లేకుండా అతి తక్కువ సమయంలో ఫైరుకు మందులు పిచికారి చేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో రామగిరి కిల్లా శాస్త్రవేత్తలైన శ్రీనివాస్ భాస్కరరావు మరియు వినోద్ కుమార్ మరియు కిరణ్ తో పాటు వ్యవసాయ శాఖ నుండి ఏవో భాస్కర్ ఏ ఈ ఓ సంధ్య కిరణ్ మౌనిక రైతులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన జిఎం ఆఫీస్ క్లర్క్ మధు కు సిబ్బంది ఘనసత్కారం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



రామగుండం ఏరియా-1 జియం కార్యాలయానికి చెందిన ఇంటర్నల్ ఆడిట్ విభాగంలో డిప్యూటి సూపరిండెంట్ గా 36 సంవత్సరాల పాటు సేవలందించిన గంటా మధు ఈరోజుతో పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జియం కార్యాలయం సమావేశహాలులో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఆర్జీ-1 జియం డి.లలిత్ కుమార్ పూలమాలలు, శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గంటా మధు క్రమశిక్షణ, స్నేహాపూర్వక స్వభావంతో అందరి మన్ననలను పొందారని ప్రశంసించారు. పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి ఒక దశలో తప్పనిసరి అవుతుందని, ఇక మిగిలిన జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, డిజియం ఆడిట్ మోహన్ రావు, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఎఐటియుసి ప్రతినిధి ఇజ్జగిరి రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, ధనలక్ష్మి భాయి, వీరారెడ్డి తదితర అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరిఖని బస్టాండ్ వద్ద సర్వీస్ రోడ్డు పనులకు శుభారంభం





**జ్యోతి నగర్ ఎన్ టి పి స మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గోదావరిఖని బస్టాండు వద్ద రెండు వైపుల సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ప్రజల రక్షణ, రవాణా సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి సర్వీస్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు పనులు బస్టాండు నుండి కవిత థియేటర్ వరకు విస్తరించనున్నాయి. ఈ రహదారి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ మార్గాన్ని అందించడమే కాకుండా, నగరంలోని ట్రాఫిక్ సమస్యలను కూడా తగ్గించనుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గోదావరిఖని నగరం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. సరికొత్త సర్వీస్ రోడ్డు ద్వారా ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి," అని అన్నారు. రహదారి అభివృద్ధి పనులు నాయకుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈ పనులు ప్రజల రక్షణకు, రవాణా సౌలభ్యానికి తోడ్పడనున్నాయని ఆయన తెలిపారు. అలాగే రహదారి విస్తరణతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు అనుగుణమైన చర్యలు కూడా చేపట్టనున్నట్టు హేచ్కేఆర్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం చైర్మన్ గట్ల రమేష్, మాజీ కార్పొరేటర్ ముస్తఫా, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ షాపింగ్ ఏరియా కూల్చివేతలు ప్రారంభం... హడావుడి కూల్చివేతలు సరైనది కాదు ...సిపిఎం.







**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ నుండి అన్నపూర్ణ కాలనీ వరకు ఇరువైపులా 40 ఫీట్ల రోడ్ల రోడ్ల వెడల్పు పనులు రామగుండం మున్సిపల్ అధికారులు శనివారం ప్రారంభించారు. రోడ్డు ఇరువైపులా ఉన్న పెద్ద పెద్ద భవనాలను తొలగిస్తున్నారు. మార్కింగ్ చేసిన అంతవరకు బిల్డింగులు కూల్చాలని యజమానులకు నోటీసులు జారీ చేశారు. అయితే ఒక్కరోజు ముందుగా మార్కింగ్ చేసి తెల్లారే కూల్చి వేయడం సరైనది కాదని సిపిఎం నాయకులు అడ్డుకున్నారు. స్థానిక వ్యాపారులు కూడా లబోదిబోమంటున్నారు. మున్సిపల్ అధికారులు 30 5 25న మార్కింగ్ చేసి ఈరోజు ఉదయాన్నే జెసిబి తో కూల్ చేయడం తొందరపాటు చర్యలని సిపిఎం పార్టీ నాయకులు నాంసాని శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి అన్నారు. కనీసం 15 రోజుల గడువు ఇచ్చిఆ తర్వాత మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలి కానీ గడువు ఎలాంటి నోటీసులుఇవ్వకుండా కూల్చివేయడాన్నీ ఖండిస్తున్నాను రోడ్లు వేల్పు చేసి అభివృద్ధి చేయడం ఆశించదగ్గ విషయమే దాన్ని ఎవరి అడ్డుకోరు కానీ వ్యాపార వర్గాలు ఇంటి యజమానులు షాపుల ముందు వారు వేసుకున్న రేకులు తాము తొలగించుకునే అవకాశం ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. ముందే మున్సిపల్ అధికారులు వ్యాపారస్తులతో చర్చించి ఒప్పించి తొలగిస్తే బాగుండేది ఎమ్మెల్యే చొరవ తీసుకొని భారీ నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ కోరుతున్నది. అంతేకాదు వార్డులలో ప్రజలు కోరుకున్న విధంగా రోడ్లు డ్రైనేజీ నిర్మించబడలేదు మున్సిపల్ అధికారులు వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించే దిశగా దృష్టి సారించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏం రామాచారి నాంసాని శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి, వ్యాపారస్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## పట్టుబడిన 10 వాహనాలు జూన్ 4న వేలం

### .... పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు

**పెద్దపల్లి, ప్రతినిధి మే -31 అక్షరం న్యూస్**

వివిధ కేసులలో పట్టుబడిన 10 వాహనాలను జూన్ 4న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ బండారికుంట లో వేలం వేస్తున్నట్లు పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేయు వాహనాలలో టివిఎస్ స్టార్ సిటీ, టాటా సుమో, టి.వి.ఎస్ ఎక్సెల్, హీరో గ్లామర్, హొండా యాక్టివా, హొండా షైన్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, హీరో హొండా ప్యాషన్ ప్లస్, హొండా ప్యాషన్ ప్లస్, టీవీఎస్ ఎక్సెల్, టీవీఎస్ సుజుకి మ్యాక్స్ వంటి వాహనాలు స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు జూన్ 4న ఉదయం 10 గంటల లోగా ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం జూన్ 4న ఉదయం 11 గంటలకు జరుగుతుందని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళలో మద్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలని పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లంబాడీలను మోసగించిన కాంగ్రెస్‌ను వదలం

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గుగులోతు రాజునాయక్

**హుస్నాబాద్/సిద్దిపేట మే 31(అక్షరం న్యూస్)**



లంబాడీలను మోసగించిన కాంగ్రెస్ ను వదలి పెట్టేది లేదని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గుగులోతు రాజునాయక్ అన్నారు. శనివారం హుస్నాబాద్ లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుగులోతు రాజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 10% ఉన్న లంబాడి సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకుగానే చూస్తుందని, ప్రజా పాలన ముసుగులో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తుందని, కానీ ఇప్పటివరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవగా, గిరిజనులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా మా జాతిని పూర్తిగా విస్మరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లో 45% లంబాడి, గిరిజనులే ఉన్నారని వారి ఓట్లతోనే నేడు సీఎం సీటు మీద కూర్చున్నారని, కృతజ్ఞత భావం లేకుండా ఆ జాతిని కించపరుస్తూ, కనీసం ప్రభుత్వంలో ఏ ఒక్క నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా కూడా అవమాన పరుస్తున్నారు. పదవులు అన్ని రేవంత్ రెడ్డి సామాజిక వర్గానికి కట్టబెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు అనేక హామీలు ఇచ్చి నేడు ఆ హామీలను అమలు చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలందరినీ మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఏఐసీసీ అధినేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ, తక్షణమే రేవంత్ రెడ్డిని సీఎం కూర్చోనించి దింపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి లంబాడీలకు ఇస్తే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుంటే.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామా గ్రామాల, తండాలలో కాంగ్రెస్ మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేలను ప్రజా ప్రతినిధులను అడుగు పెట్టబోనివ్వమన్నారు.

ఈ గిరిజన సంఘాల సమావేశంలో భీమదేవరపల్లి మాజీ జెడ్పిటిసి మాలోతు రామచంద్రనాయక్ , లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సత్యం నాయక్, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు భూక్యా కృష్ణ నాయక్ , లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య మోతిలాల్ నాయక్, హుస్నాబాద్ గిరిజన సంఘాల కోఆర్డినేటర్ భూక్యా తిరుపతి నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పాపను కుటుంబ సభ్యులకు అప్పగించిన 1టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తప్పిపోయిన 5 సంవత్సరాల ఓ పాపను గోదావరిఖని 1టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ రోజు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తప్పిపోయిన పాప సమాచారాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది బ్లూ క్లోట్స్ సిబ్బంది కి సమాచారం అందించగా బ్లూ క్లోట్స్ సిబ్బంది వెంటనే స్పందించి చిన్న పాప తల్లితండ్రుల వివరాలు గుర్తించడం కోసం ఫోటో ను సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో అప్లోడ్ చేయగా పాప బ్లూ క్లోట్స్ పోలీస్ సిబ్బంది వద్ద ఉన్నదనే సమాచారం తో పాప తల్లితండ్రులు పోలీస్ సిబ్బంది ని సంప్రదించగా పాపని తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది. పాప ఎలా తప్పోయింది అని తెలుసుకొనగా పాప తల్లితండ్రులు లక్ష్మి నగర్ లో షాపింగ్ నిమిత్తం రాగా వారి వద్ద నుండి ఆడుకుంటూ పాప లక్ష్మి నగర్ నుండి గాంధీ చౌక్ వైపు దారి మరిచిపోయి రావడం జరిగింది. తప్పిపోయిన ఆ చిన్నారిని తల్లితండ్రులకు అప్పగించిన బ్లూ క్లోట్స్ సిబ్బంది తిరుపతి, నవీన్ లను 1టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు. తమ పాప ను అప్పగించిన 1 టౌన్ పోలీసులకు ధన్యవాదాలు, తెలిపారు.




### టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు

## తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు

**శేరిలింగంపల్లి మే 31 అక్షరం ప్రతినిధి**

హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

### పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు



**పెద్దపల్లి టౌన్ మే 31 అక్షరం న్యూస్**

వివిధ కేసులలో పట్టుబడిన 10 వాహనాలను జూన్ 4న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ బండారికుంటలో వేలం వేస్తున్నట్లు పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు వేలం వేయు వాహనాలలో టీవీఎస్ స్టార్ సిటీ టాటా సుమో టీవీఎస్ ఎక్సెల్ హీరో గ్లామర్ హొండా యాక్టివా హొండా హొండా షైన్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో హీరో హొండా ప్యాషన్ ప్లస్ హొండా ఫ్యాషన్ ప్లేస్ టీవీఎస్ ఎక్సెల్ టీవీఎస్ సుజికి మ్యాక్స్ వంటి వాహనాలు స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు జూన్ 4న ఉదయం 10 గంటల లోగా ధరావత్ డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని బహిరంగ వేలం జూన్ 4 న ఉదయం 11 గంటలకు జరుగుతుందని మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళలో ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆల్ ది బెస్ట్ రోహిత్...నేటి యువతరంకు స్ఫూర్తిగా నిలబడు..

### - అభినందించిన రామగుండం ట్రాఫిక్ ఏసిపి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

చిన్న వయసులోనే 14 సార్లు రక్తదానం చేయడంతో పాటు తన స్నేహితులను కూడా సమాజ హితం వైపు నడిపించేందుకు కృషి చేస్తూ స్ఫూర్తి పురస్కారం కు ఎంపికైన దేవి లక్ష్మీ నరసయ్య - స్రవంతి దంపతుల కుమారుడు దేవి రోహిత్ ను రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన సందర్భంగా రోహిత్ ను అభినందిస్తూ నేటితరం యువతకు స్ఫూర్తిగా నిలబడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత మంచి వైపు కంటే చెడు వైపే ఎక్కువగా కనెక్ట్ అవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో ఆపదలో ఉన్నవారికి తాను రక్తదానం చేయడంతో పాటు మిత్రులకు సైతం సేవా భావం పురుడుపోస్తున్నందుకు రోహిత్ ను అభినందించారు. క్రీడాకారుడిగా, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా విశిష్ట సేవలందిస్తున్న దేవి రోహిత్ కు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని భరోసా ఇచ్చారు.



## మావో నేత కటకం సుదర్శన్‌కు ఘన నివాళులు....



**బెల్లంపల్లి, మే 31((అక్షరం న్యూస్ )**
మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కీ"శే" కటకం సుదర్శన్(ఆనంద్ ) రెండవ వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీ లోని వారి నివాసంలో ఏర్పాటు చేశారు.చేసిన కార్యక్రమంలో పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు చిత్రపటానికి నివాళులు అర్పించారు. భారతదేశాలోని దండకారణ్యం లో విప్లవోద్యమానికి బాటలు వేసి ప్రత్యామ్నాయంగా జనతానసర్కార్ ను ఏర్పాటు చేసి ప్రజావిముక్తికి దశాబ్దాలకాలంగా అలుపెరుగని పోరాటాలు చేసిన పోరాట యోధుడని పలువురు స్మరించుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జన్మదినం సదర్భంగా జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం ...



**బెల్లంపల్లి, మే 31( అక్షరం న్యూస్)**
జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నేత దుర్గం చిన్నయ్య పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన అభిమానులు ,కార్యకర్తలు శనివారం రోజు కాంటా చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్ ,పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పంతంగి సంతోష్ ,గోమాస వినోద్,మద్దెల గోపి, కలీం, ఖలీల్ , బెడ్డల మహేందర్, ధర్మేందర్,మధు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ములకలపాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న.. టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి: పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ములకలపాటి విష్ణువర్ధన రావు, సునీత రాణి దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తాం.. ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో మంత్రి పొంగులేటి..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)**
పాల్వంచ : గిరిజన అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కిన్నెరసాని లోని ఎస్టీ గురుకులంలో శనివారం నిర్వహించిన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్త సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇందిరాగాంధీ హయాంలో సుమారు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను గిరిజనులకు పంపిణీ చేశారని, ఆ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు పక్కదోవ పట్టించారని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతన విధానాలతో స్వీంలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకు విలువైన భూములను కాపాడేందుకు ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. అంతకు ముందు కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో మంత్రి పొంగులేటి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు.

## కిన్నెరసానిలో ప్రారంభమైన ఆదివాసీ శిక్షణ కార్యక్రమం..

హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)**
పాల్వంచ:మండలంలోని కిన్నెరసాని వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఆదివాసీ శిక్షణ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. పార్టీ ప్రతినిధులతో అంతర్గత సమావేశం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగనుంది. ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీకిశరీర దానం చేయడానికి ఇద్దరి అంగీకారం..!

- ఇద్దరు సింగరేణి మాజీ ఉద్యోగుల ఆదర్శవంతమైన నిర్ణయం
- అభినందన పత్రాలను అందజేసిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 31పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖనికి చెందిన సింగరేణి రిటైర్డ్ మైనింగ్ సర్దార్ మంతెన రాజలింగయ్య, సింగరేణి డిస్మిస్ కార్మికుడు నూకల గట్టయ్య ఇద్దరు మరణానంతరం వారి శరీరాలను మెడికల్ కాలేజీకి దానం చేస్తామని అంగీకారాన్ని శనివారం ప్రకటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం గోదావరిఖని గాంధీ చౌక్ చౌరస్తా సమీపంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీకి దేహదానం చేయడానికి ముందుకు వచ్చిన ఇద్దరిని, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందించారు. వీరికి సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాలను సీఐటీయూ అర్జీ -1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరెపెల్లి రాజమౌళి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సీఐటీయూ అర్జీ -1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరెపెల్లి రాజమౌళి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, జాతీయ ప్రచార కార్యదర్శి కే. ఎస్.వాసు, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు, అనుదీప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శశికళ మాట్లాడారు.
వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తన దేహాలను దానం చేస్తామని మంతెన రాజలింగయ్య, నూకల గట్టయ్య ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరు మూఢనమ్మకాలను వీడి మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్న వీరిద్దరిని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, అర్జీ-1 కార్యదర్శి మెండ శ్రీనివాస్, ప్రతినిధులు తోట నరహరి, అసరి మహేష్, ఎస్.కే.గౌస్, వేణుగోపాల్ రెడ్డి తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

## షేక్ బాజీ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న.. టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)**
కృష్ణా జిల్లా: కృష్ణా జిల్లా, కంకిపాడు లో జరుగుతున్న షేక్ బాజీ, ఆయాషా రిజ్వాన్ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీచైర్మన్ మువ్వా విజయబాబు

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)**



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డు అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించారని పోలీస్ కమిషనర్ కొనియాడారు.విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు..ఏ.రామకృష్ణ రెడ్డి ఏఎస్ఐ మధిర రూరల్ పీఎస్ డి. గోపాల్ రావు, ఏఎస్ఐ ఎర్రుపాలెం పిఎస్,జె. రమేష్ ఏఆర్ ఎస్ ఐ కె. వెంకటేశ్వర్లు (హోంగార్డు) ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ ఏసిపి సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హోంగార్డు ఉపాధ్యక్షులు ఈ వెంకటేశ్వర్లు , ట్రెజరర్ నీరజ, జాయింట్ సెక్రటరీ డి రామకృష్ణ, సిహెచ్ నాగరాజు,

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31/ తల్లాడ (అక్షరంన్యూస్)**
పాల్వంచ పట్టణంలో కేటీపీఎస్ గెస్ట్ హౌస్ నందు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ . ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తల్లాడ రియల్ ఎస్టేట్ యజమానులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31/తల్లాడ (అక్షరంన్యూస్)**



తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తల్లాడ రియల్ ఎస్టేట్ యజమానులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ యజమానులు వెంకట్, పొన్నం కృష్ణయ్య, బోనాసి శ్రీనివాసరావు, జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొల్ల బాబురావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఏరువాక ప్రారంభం కానున్న నేపథ్యంలో వ్యాపార పరంగా ప్రజలందరూ అభివృద్ధి చెందాలని స్వామివారికి పూజలు చేశారని వారు తెలిపారు.

# ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు : నిరంజన్ రెడ్డి




ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరిసాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మల్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.



## 20 కోట్ల అప్పు తీర్చలేక.. కారులో 7 మంది బలవన్మరణం!

పంచుకుల: హర్యానాలోని పంచకులలో ఏడు మంది విషం తాగి కారులో బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ప్రవీణ్ మిట్టల్ అనే వ్యక్తికి చెందిన కుటుంబం ప్రాణాలుకోల్పోయింది. అయితే ఆ ఫ్యామిలీ సుమారు 20 కోట్ల అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ మిట్టల్‌తో పాటు ఆయన భార్య, పేరెంట్స్, ముగ్గురు పిల్లలు కారులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడ్డారు. సూసైడ్ నోట్ రాసి వదిలినట్లు గుర్తించారు. అంత్యక్రియలను సందీప్ అగర్వాల్ నిర్వహించాలని కోరుతూ ఆ నోట్‌లో తెలిపారు. అయిదు రోజుల క్రితం ఆ వ్యక్తితో ప్రవీణ్ మిట్టల్ ఫోన్‌లో మాట్లాడినట్లు తేల్చారు.వివరాల్లోకి వెళ్తే.. ప్రవీణ్ మిట్టల్ కొన్నేళ్ల క్రితం హిమాచల్ ప్రదేశ్‌లోని బడ్డిలో చెత్త ఫ్యాక్టరీ పెట్టాడు. రుణం తీర్చని కారణంగా ఆ షాపును బ్యాంకు వాళ్లు కొన్నాళ్లకు సీజ్ చేశారు. తీవ్రమైన అప్పుల్లోకి వెళ్లిన మిట్టల్.. పంచకుల నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లాడు. ఆరేళ్ల పాటు కుటుంబానికి దూరంగా ఉన్నాడు. ఇంటి నుంచి వెళ్లిపోయిన టైంలో మిట్టల్‌కు 20 కోట్ల అప్పు ఉన్నట్లు సందీప్ అగర్వాల్ చెప్పాడు.కొన్నాళ్లు పంజాబ్‌లోని ఖరార్‌కు మకాం మార్చాడు. ఆ తర్వాత హర్యానాలోని పింజోర్‌కు వెళ్లాడు. నెల క్రితమే అతను పంచకులకు మళ్లీ వచ్చినట్లు తెలుస్తోంది. మిట్టల్ సొంత పట్టణం హిసార్‌లోని బర్వాలా. కొన్నాళ్ల నుంచి పంచకులలోని సాకేత్రి ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్‌గా చేస్తున్నాడు. అతని వద్ద ఉన్న రెండు ఫ్లాట్లు, వాహనాలను ఇటీవల బ్యాంక్ సీజ్ చేసింది.డెహ్రాడూల్‌లో ఉంటున్న మిట్టల్ ఫ్యామిలీ.. సోమవారం భగేశ్వర్ ధామ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్లారు. ఆ ఈవెంట్‌కు హాజరై ఇంటికి వస్తున్న సమయంలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.



## నందిని గుప్తా ఎవరు.. ? మిస్ ఇండియా నుంచి మిస్ వరల్డ్ టాప్ మోడల్ చాలెంజ్ వరకు ప్రయాణం..!

నందిని గుప్తా భారత్‌కు చెందిన ఓ మోడల్. ఆత్మవిశ్వాసం, అందం, కృషి పట్టుదలతో ఫెమినా మిస్ ఇండియా–2023 టైటిల్‌ని గెలిచింది. ప్రస్తుతం మిస్‌వరల్డ్ పోటీల్లో టాప్ మోడల్ చాలెంజ్ విజేతగా నిలిచి అంతర్జాతీయంగా భారత్ గర్వపడేలా చేసింది. తమ కలలను నిజం చేసుకునే ధైర్యం ఉన్న భారతదేశంలోని కొత్త తరం మహిళలలో నందిని గుప్తా ఒకరు. మిస్ ఇండియా నుంచి మిస్ వరల్డ్ టాప్ మోడల్ ఛాలెంజ్‌కు ఆమె ప్రయాణం అందాల పోటీల్లో రాణించాలన్న యువతులకు ప్రేరణగా నిలుస్తున్నది. మిస్ వరల్డ్ గెలిచిన తర్వాత నటనతో పాటు ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్రవేసిన ప్రియాంక చోప్రాను ప్రేరణగా తీసుకున్నట్లు నందిని గుప్తా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. నందిని గుప్తా ఎవరు ? ఇప్పటి వరకు అందాల పోటీల్లో ఆమె ప్రయాణం ఎలా సాగిందో ఓసారి తెలుసుకుందాం రండి..!నందిని గుప్తా 2003 సెప్టెంబర్ 13న రాజస్థాన్‌లోని కోటాలో జన్మించారు. ఆమె వయస్సు 21 సంవత్సరాలు. ముంబయిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో విద్యనభ్యసించింది. వృత్తిరీత్యా మోడల్ అయిన నందిని ఆ తర్వాత అందాల పోటీల్లోనూ రాణించింది. 2023లో ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ కిరీటాన్ని నందిని గుప్తా గెలుచుకుంది. రాజస్థాన్‌కు చెందిన నందిని చిన్నప్పటి నుంచి మిస్ ఇండియా కావాలని కలలు కన్నది. ఆమె తన ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సామాజిక సమస్యలపై అవగాహనతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకొని టైటిల్‌ను సాధించింది. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న మిస్ వరల్డ్ 2025 పోటీల్లో భారత్ తరఫున పాల్గొంటున్నది. నందిని టాప్ మోడల్ చాలెంజ్‌లో అద్భుత ప్రదర్శన ఇచ్చింది.ఈ చాలెంజ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీదారులు ర్యాంప్ వాక్, స్టయిలింగ్, నైపుణ్యం ఆధారంగా పోటీదారులను ఎంపిక చేయగా.. నందిని గుప్తా ఆసియా ఓషియానా విజేతగా ఎంపికయ్యారు. టాప్ మోడల్ ఛాలెంజ్ రెండు రౌండ్లలో జరిగింది. నందిని భారతీయ సంస్కృతిని చాటిచెప్పి.. న్యాయనిర్ణేతలను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. మిస్ వరల్డ్ వంటి ప్రతిష్టాత్మక పోటీలో భారతదేశం నుంచి టాప్ మోడల్ ఛాలెంజ్‌ను గెలుచుకోవడం గొప్ప గౌరవం. ఈ విజయం నందిని ఆత్మవిశ్వాసం, ఫ్యాషన్ సెన్స్, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది అంతర్జాతీయ ఫ్యాషన్, అందం పరిశ్రమలో భారతదేశం భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసింది.

## క్లాస్‌లు ఎగ్గొట్టినా వీసాలు రద్దు.. విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ కీలక హెచ్చరికలు



అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థులు, అక్రమ వలసదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలు కారణాలతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ.. వారిని దేశం నుంచి బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా భారత్ సహా యూఎస్‌లో ఉంటున్న విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ కీలక హెచ్చరికలు జారీ చేసింది.చదువుకోవడానికి అని అమెరికాకు వెళ్లి విద్యా సంస్థల అనుమతి లేకుండా క్లాసులు ఎగ్గొట్టినా వీసాలు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఇండియాలోని అమెరికా రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'డ్రాపౌట్ అయినా, క్లాస్‌లకు గైర్హాజరైనా, విద్యాసంస్థకు చెప్పకుండా స్టడీ ప్రోగ్రామ్ నుంచి వెళ్లిపోయినా.. మీ విద్యార్థి వీసా రద్దవుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా మీరు అర్హతను కోల్పోతారు. సమస్యల బారిన పడకుండా ఉండేందుకు ఈ నిబంధనలను కచ్చితంగా పాటించండి. మీ విద్యార్థి వీసాను కొనసాగించుకోండి' అని యూఎస్ ఎంబసీ ఆ ప్రకటనలో వెల్లడించింది.ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఏదో ఒక వంకతో విదేశీయులను వెనక్కి తిప్పి పంపుతున్నారు అమెరికా అధికారులు. ముందస్తు నోటీసు లేకుండా వీసాలను రద్దు చేస్తూ అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ప్రభుత్వం తన అణచివేతను తీవ్రతరం చేసింది. పాలస్తీనా అనుకూల నిరసనల నుంచి ట్రాఫిక్ ఉల్లంఘనల వరకూ.. ఇలా ఏదో ఒక కారణంతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ వారిని దేశం నుంచి బహిష్కరిస్తోంది.అమెరికాలో విద్యనభ్యసిస్తున్న 1,000 మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను ప్రభుత్వం ఇప్పటికే రద్దు చేసింది. సోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం మార్చి నుంచి హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, యూనివర్సిటీ ఆఫ్ మిషిగన్ వంటి ప్రముఖ విద్యాసంస్థలతోపాటు దేశంలోని 160 కాలేజీలు, యూనివర్సిటీలకు చెందిన వెయ్యి మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసాలను అమెరికా అధికారులు రద్దు చేశారు. ఇలా వీసా రద్దైన వారిలో చాలామంది భారతీయులు ఉన్నారు. వీసాల రద్దు లేదా స్టూడెంట్ అండ్ ఎక్స్‌చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సెవీస్) రికార్డుల నుంచి తొలగింపునకు గురైన అంతర్జాతీయ విద్యార్థులలో దాదాపు 50 శాతం మంది భారతీయులేనని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్(ఏఐఎల్ఏ) వెల్లడించింది.

## ఫుట్‌బాల్ టీమ్ విక్టరీ పరేడ్‌లోకి దూసుకెళ్లిన కారు..

### 50 మందికి గాయాలు..



ఇంగ్లండ్‌లోని లివర్‌పూల్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. లివర్‌పూల్ ప్రీమియర్ లీగ్ టైటిల్ విజయాన్ని ఆస్వాదిస్తున్న జనంపైకి ఓ కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో నలుగురు చిన్నారులు సహా దాదాపు 50 మందికిపైగా గాయాలపాలయ్యారు.ప్రీమియర్ లీగ్‌లో 20వ టైటిల్‌ను లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్ సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా లివర్‌పూల్‌లో ఆ జట్టు భారీగా సంబరాలు చేసుకుంది. అభిమానులకు అభివాదం చేస్తూ వీధుల్లో విక్టరీ పరేడ్ నిర్వహించింది. ఈ విజయోత్సవ ర్యాలీకి పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు తలివచ్చారు. దీంతో సిటీసెంటర్ మొత్తం కిక్కిరిపోయింది. ఆ సమయంలో జనసమూహంపైకి ఓ దుండగుడు కారుతో దూసుకొచ్చాడు. పలువురిని ఢీ కొట్టి ముందుకు వెళ్లాడు. ఈ ఘటనలో 50 మందికిపైగా ప్రజలు గాయాలపాలయ్యారు.వెంటనే అప్రమత్తమైన అధికారులు ఈ ఘటనకు కారణమైన 53 ఏళ్ల తెల్లజాతి బ్రిటిష్ వ్యక్తిని అరెస్ట్ చేశారు. మరోవైపు గాయపడిన వారిలో కనీసం 27 మందిని ఆసుపత్రికి తరలించినట్లు ఓ అధికారి తెలిపారు. స్వల్ప గాయాలతో ఉన్న మరో 20 మందికి సంఘటనాస్థలంలోనే చికిత్స అందించినట్లు చెప్పారు. ఈ షాకింగ్ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

# దళిత రైతుల పట్టా భూములను అన్యాక్రాంతం చేయడంపై కృష్ణారెడ్డి ఆందోళన

### రాగంపేటలో జరిగిన పౌరహక్కుల దినోత్సవం



చొప్పదండి /కరీంనగర్,మే 30 (అక్షరం న్యూస్)

ఎలాంటి క్రయ విక్రయాలు లేకున్నప్పటికీ రాగం పేటకు చెందిన పేద దళిత మహిళా రైతు భూమిని ఇతరుల పేరుపై నమోదు చేయడం తెలంగాణ రెవెన్యూ అధికారు లకే చెల్లుతుందనితక్షణం సదరు దళిత రైతు భూమి రికార్డులు సరిదిద్దాలనిచొప్పదండి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులను డమాండ్ చేశారు.మండలంలోని రాగంపేట గ్రామంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ అయినా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో వివక్ష రోజురోజుకు కొత్త రూపు సంతరించుకుంటుందని ఉన్నోడికి ఒకన్యాయం లేని వాడికి మరో న్యాయం పరిపాటిగా మారిందని సమాజంలోని నిరుపేదలకుచేయూతనివ్వాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వారి యొక్క ఆస్తులను హక్కులను హరించడం కంచే చేను మేసిన చందంగా ఉందని విరుచుకుపడ్డారు. నిరుపేద దళితులకు నీరందించే కోమటికుంట ను నింపాలని దళిత ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం కు వినతి పత్రం ఇచ్చినప్పటికీ బిజెపి జిల్లా అధ్యక్షులు పర్యటించి డిమాండ్ చేసినప్పటికీ స్థానిక ఎంఎల్ఏ స్పందించడంలేదంటే ప్రభుత్వ యంత్రాంగం ఎవరికోసం పనిచేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.ధనవంతులు ఉండే బజార్లలో నిత్యం నీటి సరఫరా జరుగుతుంటే దళితులు మాత్రం నీటి కోసం ఎదురు చూడడం 21వ శతాబ్దపు వింతగా మారిందని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సమా వేశం లో నాయకులుప్రజలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చొప్పదండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ రమణ సాయి, మాజీ సర్పంచులు మామిడి లతా రాజేశం, జేరిపోతుల వెంకటయ్య, గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్, ధీకొండ ప్రభాకర్, దండే వెంకటేష్ , అజయ్, మధుకర్, కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు దీకొండ ప్రభాకర్, మధుకర్, తిరుపతి, రాకేష్, శ్రీకర్,సంజయ్,చరణ్, రామిళ్ల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్ లో 25 ఏండ్ల బిఆర్ఎస్ రజతోత్సవ, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి కొప్పుల.



అమెరికా / డల్లాస్ / మే 31 / అక్షరం అంతర్జాతీయ న్యూస్ -: అమెరికా డల్లాస్ లోని కొమెరికా సెంటర్లో 25 ఏండ్ల బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు మరియు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు.ఈ వేడుకలు జూన్ 1, 2 తేదీల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అధ్యక్షతన జరగనున్నాయి.మాజీ మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మూల విజయ రెడ్డి ఉన్నారు.

## గుమ్లాపూర్ - చిట్యాలపెల్లి నూతన తారు రోడ్డుకి శంకుస్థాపన

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి /కరీంనగర్,మే 31 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ నుండి చిట్యాలపల్లి వరకు 4.44 కోట్ల రూపాయల నిధులతో నిర్మించే తారు రోడ్డు పనులకు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా చేపడుతున్నామని రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల జిల్లా కేంద్రానికి దూరం తగ్గడంతో పాటు విద్యార్థులకు, రోజువారి కూలీలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు అధికారులు, గుమ్లాపూర్ చిట్యాలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తిరిగి పనులు ప్రారంభమైన సెంట్రల్ లైటింగ్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



చొప్పదండి /కరీంనగర్, మే 31 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలో మళ్ళీ ప్రారంభం అయిన తిరిగి పనులు మొదలు అయిన సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతిని స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నిర్మాణంలో జాప్యం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బిల్లులను కూడా తమ ప్రజా ప్రభుత్వంలో చెల్లించామని కాబట్టి వెంటనే పనులలో వేగం పెంచాలని సూచించారు. రాబోవు రోజుల్లో చొప్పదండి మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో ముందు వరసలో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31/వైరా (అక్షరంన్యూస్)

రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి.... మదన్ లాల్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, తాళ్లూరి బ్రహ్మయ్య, పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు ఇద్దరికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31( అక్షరంన్యూస్)

ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు శనివారం విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి ఆహ్వానం మేరకు ఖమ్మంలోని

ఆయన క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వారి ఇద్దరికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. అనంతరం కాసేపు పార్టీ ముఖ్యులతో కలిసి పలు అంశాలపై చర్చించారు.

## ముస్తాబాద్ లో ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-31(అక్షరం న్యూస్)

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాల పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు.ప్రతీ సంవత్సరం ప్రభుత్వం అందించే పాఠ్య పుస్తకాలు అన్ని పాఠశాలకు శనివారం మండల విద్యా వనరుల కేంద్రం నుండి ప్రారంభించినట్లు ఎంఈఓ తెలిపారు. జూన్ 2 వ తేది నుండి ప్రాథమిక పాఠశాలలకు అందచేయనునట్లు తెలిపారు. పాఠశాల తెరిచే లోగ విద్యార్థులకు యూనిఫారం దుస్తువులు పంపిణి చేస్తామని తెలిపారు..చక్కటి నాణ్యమైన విద్యా బోధన తో పాటు విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారం, తో పాటు భోజన వసతి ఉన్నందున్న కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరరు ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది తుమ్మ రాజేందర్, రమణదేవి శ్రీకాంత్ రెడ్డి, సిఆర్పిలు పరుశరాములు, దేవరాజు, రాజు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమదానం చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### మొక్క నాటిన మీనాక్షి నటరాజన్





భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / మే 31/ అక్షరం న్యూస్ -: మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 31 / అక్షరం లీగల్ న్యూస్ -:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసు వారి చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. యువత పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని అన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని మరియు మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, పీ.పీ పీవీడీ లక్ష్మి, స్పెషల్ పి. పి. వి. నాగిరెడ్డి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు, ఏ.వో జె. కిరణ్ కుమార్, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# పేదింటి కల...సాకారం దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు

**మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-31(అక్షరం న్యూస్)

పేదింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు. శనివారం

ముస్తాబాద్ మండలంలోని మొర్రాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు,నాయకుల తో కలిసి ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు

ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఆరు గ్యారంటిలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారుముగ్గు పోసిన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన పల్లె లక్ష్మి%ఖ/శీ% ఎల్లయ్య , పల్లె లక్ష్మి %ఖ/శీ% దేవయ్య లు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గత పది సంవత్సరాల్లో మాకు ఎలాంటి న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే మాకు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి ఎస్సీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు శీల ప్రశాంత్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ సీనియర్ నాయకులు దీటి నర్సింలు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాగం కుమార్ సడిమెల శంకర్ కొప్రపు మహేష్ రెడ్డి మెంగని ఏళ్ళం మల్లేశం పల్లె వంశి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుబి

## పరామర్శ



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-31(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంచిప్పలపల్లి గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాచేట్టి లక్ష్మణ్ మాతృమూర్తి మరణించడంతో వారి కుటుంబాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అగయ్య పరామర్శించారు. భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. వీరితో పాటుఎల్లారెడ్డిపేట సింగిల్ విండో చైర్మన్ జిల్లా రెడ్డి సంఘము అధ్యక్షులు కృష్ణ రెడ్డి, ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, మాజీ సర్పంచ్ చీటి వెంకట నర్సింగరావు, ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, చిప్పలపల్లి మాజీ సర్పంచ్ గాడిచర్ల దేవయ్య,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాడేపు ఎల్లం,మాజీ ఏ ఎం సీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు,తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల/ పెద్దపల్లి మే31(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో గడవంచ కులస్తుల ఆరోగ్యదైవం నూతన పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం రంగా రంగా వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మలగన్న అమ్మ పోచమ్మ తల్లి అని ప్రజలంతా సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా ఉండే విధంగా చూడాలని ఆ పోచమ్మ తల్లిని మొక్కుకున్నట్టు దాసరి పేర్కొన్నారు ఆయన వెంట కనికి రెడ్డి సతీష్ కనకిరెడ్డి సూర్యనారాయణ కనిగిరి అనిల్ తోపాటు రాచర్ల కుమార్ పైడి తోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కి ఘనంగా సన్మానించారు.

## బిపరామర్శ



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-31(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఇటీవల పాలీసెట్ ర్యాంక్ రానందుకు మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడిన పదవ తరగతి విద్యార్థిని గూడ స్నేహిత , కుటుంసభ్యులను ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పరామర్శించారు వారికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు వారి కుటుంబం కు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుబి

## ఎన్ ఆర్ ఐ ఏళ్ల రాంరెడ్డి కి డాక్టరేట్ ప్రదానం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-31(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సింగపూర్ ఎన్ ఆర్ ఐ (%చీ=×% - నాన్ రెసిడెంట్ ఇండియన్) అభ్యర్థి ఏళ్ల రాంరెడ్డి ని ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ హొసూరు (తమిళనాడు ) వారు అతను చేసిన సామాజిక సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డు అందచేసిసత్కరించారు. గౌరవ డాక్టరేట్ తమిళనాడు హొసూరు లో జరిగిన ఈ కార్యక్రమంలో ఏళ్ల రాంరెడ్డి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం పట్ల సంఘాలు ,సామజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు,మేధావులు ఇతర రంగాలకు చెందిన వారు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఏళ్ల రాంరెడ్డి మాట్లాడుతూ తనకు గౌరవ డాక్టరేట్ అవార్డు అందించడం ఎంతో ఆనందానికి గురించేసిందన్నారు వారికి తన తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలి..... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)

రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం అదనపు కలెక్టర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్‌వి చిల్లర వ్యాఖ్యలు

**ఎక్స్ వేదికగా హరీష్ రావు ఖండన**

హైదరాబాద్,మే31(అక్షరం న్యూస్)

పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉండి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు- అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి,సిఎం రేవంత్‌రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్దాలు, నిజం అయిపోవు అని పేర్కొన్నారు. పెళ్ళి లోనో, చావు లోనో కలిసిన సందర్భాలే తప్ప ఆయన ఆరోపించినట్లు- ఇతర పార్టీ నాయకులను గానీ, తమ పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ తాను వ్యక్తిగతంగా కలిసింది లేదని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మహేష్‌కుమార్ గౌడ్ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ది పొందాలని చూడను అని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు- వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు అమలుపై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్‌కు హరీష్‌రావు సూచించారు.

## వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గం ఎన్నిక



సంగారెడ్డి/అందోల్/రాయికోడ్/జూన్01/అక్షరం న్యూస్ - :సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గాన్ని మండల క్రమశిక్షణ కమిటీ సభ్యులు మల్లికార్జున్ పాటిల్, సుధీర్ పాటిల్, సిద్దన్న పటేల్, బస్వరాజ్ పటేల్,సుభాష్ పాటిల్, కేదరినాథ్ పటేల్ ఆధ్వర్యంలో శనివారం వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రాయికోడ్ మండల వీరశైవ లింగాయత్ సమాజ గౌరవ అధ్యక్షుడిగా రాయికోడ్ గ్రామనికి చెందిన గాండ్ల శివకుమార్,అధ్యక్షుడిగా పి.సంగమేశ్వర్ పాటిల్(మహ్మదాపూర్), ఉపాధ్యక్షుడిగా రొడ్డ శ్రీనివాస్(చెర్ల రాయిపల్లి),ప్రధాన కార్యదర్శి గా ఎం.సంగమేశ్వర్(పంపాడ్), కార్యదర్శిగా ఎం.సంగయ్య స్వామి(ధర్మపూర్),కోశాధికారిగా బస్లింగప్పా(పిప్పడ్ పల్లి), మండల యూత్ అధ్యక్షుడిగా మెటల్ కుంట సంగమేశ్వర్(రాయికోడ్), ప్రధాన కార్యదర్శిగా షెట్కార్ రాజు(నల్లంపల్లి), మండల ధార్మిక ప్రచార కమిటీ అధ్యక్షుడిగా బీరదర్ హన్మంత్ రావు పటేల్(ధర్మపూర్), కార్యదర్శిగా హరి నేత్రయ్యస్వామి (సిరూర్),ఉప కార్యదర్శిగా ఏ.బస్వరాజ్(ఇటికేపల్లి) ను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలవీరశైవ లింగాయత్ సమాజ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -31(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామం లో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరుగనున్న ఉత్సవాల్లో మొదటి రోజున హోమ పూజలు చేసి బొడ్రాయికి ధాన్య, ఫల శయ దివాసనం పూజలు చేశారు జరుగుతున్న ఉత్సవాల్లో పెద్ద సంఖ్య%తీ%లో భక్తులు పాల్గొన్నారు. అర్చకులు బొడ్రాయి పవిత్రతను, ప్రతిష్టాపన ఆవశ్యకాన్ని వివరించారు. ప్రతిష్టాపన పూర్తయ్యాక నిత్య పూజలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ జనగామ భాగ్య శ్రీ, మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు

## నరసరావుపేట గ్రామంలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31/ తల్లాడ అక్షరంన్యూస్)

తల్లాడ: తల్లాడ మండలం నరసరావుపేట గ్రామంలో నూతన రామాలయ నిర్మాణానికి శనివారం అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక






మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.

# దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ



'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్‌-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు- సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ- ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి.
ఇటీ-వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ-జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటు-ంది.

# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు.... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ..
- రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)

భూ భారతి చట్టం క్రింద ప్రజల నుంచి వచ్చే భూసమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి నేలకొండపల్లి, బోనకల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందం, నాయబ్ తహసిల్దార్ అధ్యక్షతన మరో బృందం ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అన్నారు. ప్రతి మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల నిర్వహణ సంబంధించి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి భూ సమస్య దరఖాస్తుకు సంబంధించి రసీదు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అవసరమైన మేర హెల్ప్ డెస్క్, దరఖాస్తులు స్వీకరించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.ఆర్.ఎస్.ఆర్, పి.ఓ.టి, భూ సేకరణ కేసులు, సరిహద్దు వివాదాలు, పార్ట్ బీ కేసులు, అసైన్మెంట్ భూములకు సంబంధించిన వివాదాలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. జూన్ 1 నాటికి ప్రతి మండలంలో అవసరమైన మేర దరఖాస్తులను ప్రింట్ తీసి పెట్టుకోవాలని అన్నారు.

రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం, నిబంధనల మేరకు పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి సీపీఐ..

- పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలకు విముక్తి..
- ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ఉద్యమించాలి..
- నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి..
- నకిలీ విత్తనాలు విక్రయించే విత్తన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 31 (అక్షరంన్యూస్)

ప్రజా సమస్య ల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా ఉద్యమాలు నిర్మించి, పేదల పక్షపాతిగా, వారికి పెద్దన్నగా సీపీఐ పార్టీ నిలిచిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఉద్ఘాటించారు. స్థానిక ఖమ్మం శనివారం వన్ టౌన్ ఏరియా మహాసభ మాదుగుల నాగేశ్వరరావు మలకొండయ్య. అధ్యక్షతన రాధాకృష్ణ మినీ ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ మహాసభకు సూచికగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కే జానిమియా పతాకాన్ని ఆవిష్కరించారు

అనంతరం జరిగిన మహాసభను ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర సంక్షోభం నెట్టి వేయబడుతున్నారని అయన విమర్శించారు. ప్రజా పోరాటాలు నిర్వహించటం ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయాన్నారు. ఉద్యమ కార్యాచరణే లక్ష్యంగా శాఖ, మండల మహా సభలు జరపాలన్నారు. మహాసభల్లో స్థానిక సమస్యలు గుర్తించి, సమస్య లపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని అయన పేర్కొన్నారు.

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ కార్మికులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని కేటాయించవలసిన నిధులను కేటాయించకుండా తగ్గిస్తూ 2025 సంవత్సరానికిగాను కేవలం 69 వేల కోట్ల కేటాయించడం వలన పని దినాలు తగ్గిపోయి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని ఉపాధి హామీ పనులు పరిరక్షణకై చట్టంలో సమగ్రంగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు కనీసం ఉపాధి అవకాశాలు కల్పించాలని తగిన వేతనం ఇవ్వాలని మాత్రమే పేద ప్రజలు ఈ ప్రభుత్వాలని అడుగుతున్నారన్నారు ఉపాధి హామీ చట్టం ప్రకారం ఏడాదికి 100 రోజులు పని కల్పించాల్సిన ప్రభుత్వం 40 నుంచి 50 రోజులు కూడా పని కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నకిలీ విత్తనాల విక్రయదారులు అక్రమార్కులు అదునుగా తీసుకొని వివిధ రకాల కొత్త కంపెనీల పేర్లతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులు ఎంతో ఆశతో ఎక్కువ దిగుబడి వస్తాయని చెప్పి మోసగాళ్లు చెప్పే మాటలు విని నకిలీ విత్తనాలు కొని తీవ్రంగా ప్రతి సంవత్సరం నష్టపోతున్నారన్నారు. ముందస్తుగా నకిలీ విత్తనాల పేర్లతోటి మార్కెట్లో బహిరంగ నకిలీ విత్తనాలు అమ్ముతున్న విక్రయదారులను అరికట్టడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమయ్యారన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే విత్తన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని దండి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం పగడాల మల్లేష్.వన్ టౌన్ ఏరియా నాయకులు %ంఎ% యాకుబ్, రావుల హనుమంతరావు.

సిద్ధి శ్రీనివాసరావు సోమోజులో సరోజనమ్మ నారపోగు నాగమణి, మెంటెం రవి కారం సామేలు శీలం నాగేశ్వరరావు.యాతం భూపాల్ రెడ్డి. కాట్ల నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

**అనంతరం నూతన సమితి ఎన్నిక.**

21 మందితో నూతన కౌన్సిల్ ఏర్పాటు.నూతన కార్యదర్శిగా వరద నరసింహారావు. ఇద్దరు సహాయ కార్యదర్శులుగా మాదుగుల నాగేశ్వరరావు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మల కొండయ్య. లును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# ముంబయి విజయంలో బుమ్రా కీలక పాత్ర

2025 ఐపీఎల్?లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్- 2కు అర్హత సాధించింది. ముల్లాన్?పుర్ వేదికగా శుక్రవారం గుజరాత్?తో జరిగిన మ్యాచ్?లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గింది. నాకౌట్? మ్యాచ్?లో ముంబయి విజయంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. కీలక సమయంలో యంగ్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్‌ను పెవిలియన్ పంపి మ్యాచ్?ను మలుపు తిప్పాడు. దీనిపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందిస్తూ, బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు.'ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బుమ్రాకు కరెక్ట్? టైమ్?కు బంతినిచ్చాడు. తన బౌలింగ్?లో సాయి సుదర్శన్ బాగా ఆడడం వల్ల, బుమ్రాను కాస్త ఆలస్యంగా దింపాడు. అయితే 14వ ఓవర్ వేయడానికి బుమ్రా రాగానే, అతడి బౌలింగ్ కోటా పూర్తైయ్యే వరకు మ్యాచ్




ముగియనట్లే అని నేను నా కుమారుడితో చెప్పాను.
తను ఎందుకు అత్యుత్తమ బౌలరో ఈ మ్యాచ్?తో మరోసారి నిరూపించుకున్నాడు. ఇక సూపర్ ఫామ్?లో ఉన్న సాయి సుదర్శన్ కొద్ది సేపటికే ఔటవ్వడం మ్యాచ్‌లో మరో టర్నింగ్ పాయింట్. నిజానికి ఈ మ్యాచ్‌లో గుజరాత్?కు ఏదీ కలిసిరాలేదు' అని డివిలియర్స్? ఓ లైవ్ స్ట్రీమింగ్? ప్లాట్?ఫామ్?తో పేర్కొన్నాడు.కాగా, ఈ మ్యాచ్?లో 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్?లోనే మ్యాచ్ మలుపు తిరిగింది.? నాలుగో బంతికి సూపర్ యార్కర్?తో వాషింగ్టన్ సుందర్?ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్?లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్?లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్?ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్?గా బుమ్రా ఈ మ్యాచ్?లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.తాజా విజయంలో ముంబయి క్వాలిఫయర్?- 2కు దూసుకెళ్లింది. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా పంజాబ్?తో ఈ మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గిన జట్టు ఫైనల్?లో ఆర్సీబీతో టైటిల్ ఫైట్?కు అర్హత సాధిస్తుంది.

# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు

**ఫొటోలను చూసి కామెంట్స్**



అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు- సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.



## ఐపీఎల్ కప్ పై చర్చోపచర్చలు

ఐపీఎల్ ఫైనల్ కు చాన్నాళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేరింది. ఎప్పుడూ లేని విధంగా ఈ జట్టు కప్పు గెలవాలా లేదా అన్నదానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో భిన్నమైన మీమ్స్ వస్తున్నాయి. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చాలా సార్లు బ్యాడ్ లక్ పరిస్థితిని ఎదుర్కొంది. బెంగళూరు మొదటి నుంచి ఫేవరేట్ టీమే కానీ లక్ కలసి రాలేదు. కోహ్లీ లాంటి వజ్రం ఆ టీములో ఉన్నా .. స్టార్ ఆటగాళ్లు ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆశలు రేపడం.. తర్వాత ఓడిపోవడం కామన్ అయిపోయింది. చివరిగా 9 ఏళ్ల కిందట ఫైనల్ చేరారు. ఇప్పుడు మరోసారి అలాంటి అవకాశం ఉంది. క్వాలిఫయర్ లో ఏకపక్షంగా గెలిచి ఫైనల్ చేరుకున్నారు. ఇంకొక్క అడుగు వేస్తే టైటిల్ అందుకుంటారు. ఇప్పుడు ఐపీఎల్ ఫ్యాన్స్ మొత్తం రాయల్ చాలెంజర్స్ బెంగళూరే కప్ అందుకోవాలని అనుకుంటున్నారు. కనీసం కోహ్లీ కోసమైనా కప్ ఆ జట్టు గెలవాలని సగటు క్రికెట్ ప్రేమికుడు కోరుకుంటున్నాడు. అందుకే ఈ సారి ఫైనల్ రికార్డు స్థాయిలో వ్యూయర్ షిప్ సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. అన్ని జట్లపై ఈ టోర్నీలో బెంగళూరు మంచి ఆటతీరు కనబరిచిందని అంటున్నారు. అయితే హ్యూమనిటీ పేరుతో బెంగళూరును ట్రోల్ చేయడం మాత్రం నెటిజన్లు కొనసాగిస్తున్నారు.


# చిత్రోదయం

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

**రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్**



ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు- తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి -ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమింట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు.ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.



# క్రీడోదయం

# కొన్ని తప్పిదాలే మా కొంప ముంచాయి

**ఓటమిపై గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్**



ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరిగింది. ఈ నాకౌట్ మ్యాచ్‌లో 5 సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మాజీ ఛాంపియన్ గుజరాత్‌ను 20 పరుగుల తేడాతో ఓడించింది. రెండో కప్ కొట్టాలన్న గుజరాత్ ఆశలకు ముంబై గండి కొట్టింది. దాదాపు 16 ఓవర్ల వరకు రేసులో ఉన్న గుజరాత్ టైటాన్స్ చివర్లో గాడి తప్పింది. జట్టు ఓటమిపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మ్యాచ్ అనంతరం పలు విషయాలు చెప్పాడు. జీటీ ఓటమికి కారణాలపై మాట్లాడుతూ, 3 క్యాచ్‌లు వదిలేయడం వల్ల బౌలర్లకు ఫీల్డింగ్ నుండి ఎలాంటి హెల్ప్ లభించలేదు. దాంతో బౌలర్ల మనోస్థైర్యం దెబ్బతింది. వారు కట్టుదిట్టంగా బంతులేసినా, లైఫ్ దొరికిన బ్యాటర్లు ఈజీగా పరుగులు రాబట్టడం మాకు మైనస్ అయిందని గిల్ తెలిపాడు. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓటమిపై స్పందించాడు. ఎలిమినేటర్ మ్యాచ్ అద్భుతంగా జరిగింది. మేం మంచి క్రికెట్ ఆడాము. నేటి మ్యాచ్‌లో చివరి 3-4 ఓవర్లు మాకు కలిసిరాలేదు. అయినప్పటికీ ఇది అద్భుతమైన మ్యాచ్. ఆరంభం నుంచి బాగానే ఆడి పరుగులు రాబట్టాం. కానీ ఫీల్డింగ్ లో 3 క్యాచ్‌లు వదిలేయడం బౌలర్ల లయను దెబ్బతీసింది. దాంతో ముంబై బ్యాటర్లను జీటీ బౌలర్లు నియంత్రించలేకపోయారు. ఛేజింగ్ చేయడానికి క్రీజులోకి దిగినప్పుడు స్వేచ్ఛగా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడాలనుకున్నాం. అదే మా ముందున్న ఏకైక విషయం. సాయిసుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే చెప్పాం. ఆ ఇద్దరు ఆటగాళ్లు కూడా మ్యాచ్ గెలవడమే మా లక్ష్యం అన్నట్లు ఆడారు. సుందర్ విలువైన పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ ఔట్ కావడం మ్యాచ్ ను మలుపుతిప్పింది. ఆ తరువాత వేగంగా పరుగులు చేయకపోవడంతో లక్ష్యానికి దూరమయ్యాం. సాయి సుదర్శన్ ఈ సీజన్‌లో గుజరాత్‌కు అద్భుతంగా ఆడి విజయాలు అందించాడు. ఈ పిచ్‌లో 210 పరుగుల టార్గెట్ వరకు ఛేజ్ చేయవచ్చు. కానీ ఫీల్డింగ్ లో చేసిన పొరపాట్లే మ్యాచ్ ను దూరం చేశాయని' గిల్ అన్నాడు.గుజరాత్‌పై నెగ్గిన ముంబై ఇండియన్స్ క్వాలిఫైయర్-2కు ఎంటరైంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్, క్వాలిఫయర్ 1లో ఓటమి చెందిన పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ముంబై, పంజాబ్ మధ్య జరిగే మ్యాచ్‌లో నెగ్గే జట్టు జూన్ 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. పంజాబ్ లోని ముల్లన్ పూర్ లో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ సూపర్ ఫిఫ్టీ (50 బంతుల్లో 81, 9 ఫోర్లు, 4 సిక్సర్లు), టాప్ స్కోరర్ గా నిలిచాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ చెరో 2 వికెట్లు తీశారు. ఛేజింగ్ లో ఓవర్లన్నీ ఆడిన గుజరాత్ 6 వికెట్లకు 208 పరుగులకే పరిమితమై 20 పరుగుల తేడాతో ఓడిపోయింది. జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ భారీ అర్ధ సెంచరీ (49 బంతుల్లో 80, 10 ఫోర్లు, 1 సిక్సర్లు)తో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. వాషింగ్టన్ సుందర్ సైతం (24 బంతుల్లో 48 పరుగులు) జట్టును గెలిపించేందుకు విఫల ప్రయత్నం చేశారు. ముంబై బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ కు 2 వికెట్లు దక్కాయి. గుజరాత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆదివారం జరిగే క్వాలిఫయర్ 2లో పంజాబ్ తో ముంబై తలపడుతుంది.

## విరాట్ కోహ్లీ స్లెడ్జింగ్‌పై తీవ్ర దుమారం

**ఓవరాక్షన్ గా ఫీలౌతున్న అభిమానులు**

ఎంతో కష్టపడి స్టార్ బ్యాటర్‌గా ఎదిగి భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి విరాట్ కోహ్లీ. ఆటపరంగా ఎలాంటి వంక పెట్టలేని క్రికెటర్ కోహ్లీ. కానీ ఆట కాకుండా మైదానంలో ఆడే సమయంలో సంబరాలు చేసుకోవడం ఒక్కోసారి శ్రుతిమించుతాయి. ఔటయిన ఆనందంలో.. గెలిచిన సంబరాల్లో కోహ్లీ ఒక్కోసారి చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. అలాంటి ప్రవర్తనతోనే తాజాగా మరో వివాదంలో కోహ్లీ చిక్కుకున్నాడు. ఓ యువ ఆటగాడిని స్లెడ్జింగ్‌కు పాల్పడడం తీవ్ర దుమారం రేపుతోంది.ఐపీఎల్ 2025 తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. పంజాబ్ కింగ్స్‌ను పూర్తిగా చిత్తుచేసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 8 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి సగర్వంగా ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. బౌలింగ్.. బ్యాటింగ్‌లో పూర్తిస్థాయిలో అదరగొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ అందుకునేందుకు అడుగుదూరంలో నిలిచింది. ఈ మ్యాచ్ గెలిచిన ఆనందంలో అందరూ ఉండగా విరాట్ కోహ్లీ మాత్రం వివాదంలో చిక్కుకున్నాడు.మొదటి ఇన్నింగ్స్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్న సమయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా 8వ స్థానంలో ముషీర్ ఖాన్ వచ్చాడు. క్రీజులోకి బ్యాటింగ్ సిద్ధమవుతున్న సమయంలో వెనుకాల కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్నాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లీ ముషీర్ ఖాన్‌ను ఉద్దేశించి హావభావాలతోపాటు అతడు కొన్ని కామెంట్లు చేశాడు. సర్ఫరాజ్ ఖన్ సోదరుడు ముషీర్ ఖాన్ బ్యాటింగ్‌కు దిగాడు.స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముషీర్ ఖాన్‌ను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'యేతో పానీ పిలతా హై' అంటూ స్లెడ్జింగ్ చేశాడు. ఇతగాడు నీళ్లు అందిస్తాడని కామెంట్ చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. అలా అంటూనే నీళ్లు తాగిస్తాడు అని హావభావాలతో వివరించాడు. చేతితో నీళ్లు తాగుతాడని వ్యక్తపర్చాడు. యువ ఆటగాడిని చులకన చేయడం లైవ్‌లో రికార్డు అయ్యింది. ఆ క్లిప్‌లు వైరల్‌గా మారాయి. ఒక సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇలా యువ ఆటగాడిని చులకన చేయడం తీవ్ర వివాదంగా మారింది. కష్టపడి కింద స్థాయి నుంచి వచ్చిన విరాట్ కోహ్లీ ఎంతో గొప్ప క్రికెటర్‌గా ఎదిగాడు. గొప్ప ఆటగాడిగా.. కెప్టెన్‌గా రాణించిన విరాట్ కోహ్లీ ఇలా చేయడం సరికాదని నెటిజన్లు చెబుతున్నారు. విరాట్ కోహ్లీ ఓవర్ యాక్షన్ తగ్గించుకోవాలని కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ యాక్షన్ కారణంగానే బెంగళూరు జట్టుకు ఇంకా ఐపీఎల్ ట్రోఫీ రాలేదని విమర్శలు చేస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609